చురక

అధికార యంత్రాంగం
అవినీతికి తల్లి వేరు
ప్రభుత్వంలెవరొచ్చినా
బందుకాదా దాని జోరు.

లక్షల్లో జీతమున్నా
లంచాలే వారి బతుకు
పీడించి తింటున్నరు
ప్రజల రక్త మెతుకు



-వేల్పుల నారాయణ
9440433475

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com




మాసబ్‌ట్యాంక్‌లోని సమాచార భవన్‌లో సోమవారం సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన హనుమంతరావు


హైదరాబాద్ బుధవారం 7-2-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:147 పేజీలు:6 వెల: రూ.1/-


## వైద్య పరికరాల ఉత్పత్తికి 24 వేల కోట్లతో ప్రోత్సాహం..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:అధునాతన వైద్య పరికరాల కోసం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, దేశీయంగా వాటి ఉత్పత్తిని ప్రోత్సహించే లక్ష్యంతో రూ. 24,300 కోట్లతో అనేక ప్రోత్సాహక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు కేంద్ర రసాయన, ఎరువుల శాఖ సహాయ మంత్రి భగవంత్ ఖుబా వెల్లడించారు.

రాజ్యసభలో మంగళవారం వైఎస్సార్సీపీ ఎంపీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ 2020-21 నుండి 2022-23 వరకు 2,2274 డాలర్ల విలువైన వైద్య పరికరాలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోగా దేసం నుంచి కేవలం 8,846 డాలర్ల విలువైన వైద్య పరికరాలను మాత్రమే ఎగుమతి చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దేశీయంగా అధునాతన వైద్య పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక చర్యలకు శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు.

దేశీయంగా వైద్య పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు రూ. 3,240 కోట్లతో ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీంను (పిఎల్ఐఎస్) రూపొందించినట్లు తెలిపారు.

ఈ పథకం కింద ఎంపికైన కంపెనీలకు దేశీయంగా ఉత్పత్తి చేసిన వైద్య పరికరాల అమ్మకాలపై 5% నగదు ప్రోత్సాహకం అందిస్తున్నట్లు తెలిపారు. రేడియో థెరపీ, ఇమేజింగ్ డివైసెస్, ఎనస్థీషియా, కార్డియో రెస్పిరేటరీ, క్రిటికల్ కేర్, ఇంప్లాంట్స్ వంటి నిర్దేశిత సెగ్మెంట్లలో 5 సంవత్సరాల కాలానికి ఈ పథకం ద్వారా ఆయా పరిశ్రమలకు ప్రోత్సాహకం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు 26 కంపెనీలకు ఆథరైజేషన్ మంజూరు చేసినట్లు శ్రీ ఖుబా చెప్పారు.

## మార్కెట్‌లోకి 'భారత్ రైస్' ప్రారంభించిన కేంద్రమంత్రి..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:ఈ ఏడాది దేశంలో బియ్యం ధరలు భారీగా పెరగడంతో కేంద్ర ప్రభుత్వం 'భారత్ రైస్' పేరుతో రాయితీపై బియ్యం అమ్మకాలకు శ్రీకారం చుట్టింది. ఇవాళ (మంగళవారం) సాయంత్రం 4 గంటలకు కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో ఈ సబ్సిడీ బియ్యం అమ్మకాలను ప్రారంభించారు.

ఈ రాయితీ బియ్యాన్ని వినియోగదారులకు కిలో రూ.29కే అందజేయనున్నారు. ఇవాల్టి నుంచి ఎన్ఏఎఫ్ఈడీ (ఔంఈఇఆ), ఎన్సీసీఎఫ్ (ఔఅఈ), కేంద్రీయ భండార్ సహా అన్ని ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌లో ఈ బియ్యాన్ని అందుబాటులో ఉంచనున్నారు. ఈ ప్యాక్ చేసిన బియ్యం 5 కిలోలు, 10 కిలోల బ్యాగులలో లభ్యమవుతాయి.

దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి కేంద్రం తొలుత 'భారత్ బ్రాండ్' కింద తక్కువ ధరకు గోధుమ పిండి, పప్పులు, ఉల్లిపాయలు, టమోటాల విక్రయాలను ప్రారంభించింది. 'భారత్ ఆటా'ను 2023 నవంబరు 6న మార్కెట్‌లోకి తీసుకొచ్చింది.

కాగా, తొలి దశలో 5 లక్షల టన్నుల భారత్ బ్రాండ్ బియ్యాన్ని విక్రయించాలని కేంద్రం నిర్ణయించింది. గత ఏడాదితో పోలిస్తే బియ్యం రిటైల్ ధరలు 13.8 శాతం, హోల్‌సేల్ ధరలు 15.7 శాతం పెరిగాయి. ఈ నేపథ్యంలో ప్రజలకు సరసమైన ధరలకే బియ్యం అందించాలనే ఉద్దేశంతో కేంద్రం భారత్ రైస్‌ను తీసుకువచ్చింది.



## అనాథలకు అండగా నిలవాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, ఫిబ్రవరి 6: అనాథ పిల్లలకు అండగా ఉండాలని, సామాజిక బాధ్యతగా వారిని సంరక్షించాలని ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం సుందరయ్య విజ్ఞానం కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం, మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా పరిధిలో ఉన్న చైల్డ్, అనాథాశ్రయాలు, శిశు సంరక్షణ కేంద్రాల్లో ఉండే చిన్నారులకు జారీ చేసిన కుల, ఆదాయ, బర్త్, ఆధార్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దల సంరక్షణ లేక, కుటుంబ సభ్యులను కోల్పోయిన ఎంతోమంది చిన్నారులకు ప్రభుత్వ ధృవీకరణ పత్రాలను తీసుకోవడం అత్యంత క్లిష్టతరమని అన్నారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో వారికి గుర్తింపు, ధృవీకరణ పత్రాలను జారీ అభినందనీయమని పేర్కొన్నారు . ఏ తోడు లేకున్నాగాని ప్రభుత్వం, సమాజం తోడుంటూ వీరిని ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతో మంది అభాగ్యులకు ఈ తరహా స్పెషల్ డ్రైవ్‌లతో విద్యా, ఉద్యోగాలకు అవసరమైన ధృవీకరణ పత్రాలను సులభంగా పొందేందుకు వీలు ఉంటుందన్నారు.

అనాథ సంరక్షణకు ప్రభుత్వం నుంచి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామని, సంరక్షకులను కోల్పోయిన చిన్నారులను గుర్తించి చైల్డ్ కేర్ సెంటర్‌ల్లో చేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఇదీ అందరీ సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎన్జీజీవోలు, చైల్డ్ కేర్ సెంటర్లతోపాటు, మహిళ శిశు సంక్షేమ శాఖ పరిధిలోని శిశు విహార్ అధికారులు పాల్గొన్నారు.

## ఇండియా ఎనర్జీ వీక్ 2024 ను ప్రారంభించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:ఇండియా ఎనర్జీ వీక్ 2024 ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గోవా లో ఈ రోజు న ప్రారంభించారు. ఇండియా ఎనర్జీ వీక్ 2024 అనేది భారతదేశం యొక్క అతి పెద్దది అయినటువంటి మరియు సర్వతోముఖమైనటువంటి శక్తి సంబంధి ఏకైక ప్రదర్శన, ఇంకా సమావేశం అని చెప్పాలి. శక్తి పరం గా పరివర్తన కై భారతదేశం నిర్దేశించుకొన్న లక్ష్యాల కు ఉత్ప్రేరకం గా ఉండేటట్టు ఎనర్జీ వేల్యూ చైన్ లోని వేరు వేరు భాగాల ను ఒక చోటు కు చేర్చడం ఈ కార్యక్రమం యొక్క ప్రధానోద్దేశ్యం గా ఉంది. గ్లోబల్ ఆయిల్ ఒ గ్యాస్ సిఇఒ లతో మరియు నిపుణుల తో ఒక రౌండ్ టేబుల్ ను కూడా ప్రధాన మంత్రి నిర్వహించారు.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి కి ఇండియా ఎనర్జీ వీక్ యొక్క రెండో సంచిక లో పాలుపంచుకోవడానికి ఇదే ఆహ్వానం అన్నారు. ఈ కార్యక్రమం శక్తి భరితం అయినటువంటి గోవా రాష్ట్రం లో జరుగుతూ ఉన్నందుకు ప్రధాన మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. గోవా ఆతిథేయ భావన కు, ప్రాకృతిక శోభ కు పేరు తెచ్చుకొన్న రాష్ట్రం; ఇక్కడి సంస్కృతి యావత్తు ప్రపంచం నుండి తరలి వచ్చేటటువంటి పర్యటకుల పైన ఎక్కడలేని ప్రభావాన్ని చూపెడుతుంది అని ఆయన అన్నారు. "గోవా అభివృద్ధి తాలూకు సరిక్రొత్త శిఖరాల ను అందుకొంటోంది" అని ప్రధాన మంత్రి అన్నారు. పర్యావరణం పట్ల చైతన్యం తో కూడి ఉండే మరియు దీర్ఘకాలికమైనటువంటి దృక్పథాన్ని గురించి చర్చించడాని కి గోవా ఒక సినలైన స్థలం అని ఆయన అభివర్ణించారు. ఇండియా ఎనర్జీ వీక్ 2024 లో పాలుపంచుకోవడాని కి గోవా లో గుమికూడిన విదేశీ అతిథులు ఈ రాష్ట్రం తాలూకు జీవనకాల జ్ఞాపకాన్ని వారి వెంట తీసుకు వెళ్తారు అనే నమ్మకాన్ని ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు.

ఃఆర్థిక సంవత్సరం లో తొలి ఆరు నెలల్లో భారతదేశం యొక్క స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) రేటు 7.5 శాతాన్ని మించిన ఒక ముఖ్యమైనటువంటి కాల ఖండం లో ఇండియా ఎనర్జీ వీక్ 2024 కార్యక్రమం జరుగుతోంది అని ప్రధాన మంత్రి గుర్తు కు తీసుకు వస్తూ, ఈ యొక్క వృద్ధి రేటు ప్రపంచ వృద్ధి అంచనా కంటే అధికం గా ఉండి భారతదేశాన్ని ప్రపంచం లో అత్యంత వేగవంతం గా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ గా మలచింది అని అన్నారు. రాబోయే కాలం లో ఇదే విధమైన వృద్ధి ధోరణులు ఉండవచ్చన్న అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎమ్ఎఫ్) యొక్క సూచన ను సైతం ఆయన ప్రస్తావించారు. "భారతదేశం త్వరలో ప్రపంచం లో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ గా నిలుస్తుంది అని ప్రపంచం అంతటా ఉన్నటువంటి ఆర్థిక నిపుణులు నమ్ముతున్నారు" , అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. మరి ఇదే సందర్భం లో భారతదేశం యొక్క వృద్ధి గాథ లో శక్తి రంగం యొక్క పరిధి విస్తరిస్తుండడాన్ని గురించి శ్రీ నరేంద్ర మోదీ నొక్కి పలికారు.

ఃభారతదేశం ప్రపంచం లో కెల్లా మూడో అతి పెద్దది అయినటువంటి శక్తి, చమురు, ఇంకా ఎల్‌పిజి వినియోగదారు దేశం గా ఉన్నదన్న విషయాన్ని ప్రధాన మంత్రి ప్రస్తావించారు. దీనికి తోడు, భారతదేశం నాలుగో అతి పెద్దది అయినటువంటి ఎల్ఎన్‌జి దిగుమతిదారు దేశం, రిఫైనరు అనే కాకుండా నాలుగో అతి పెద్ద ఆటోమొబైల్ మార్కెట్ కూడా ను అని ఆయన అన్నారు. దేశం లో విద్యుత్తు వాహనాల (ఇవి స్) కు డిమాండు అధికం అవుతున్న సంగతి ని కూడా ఆయన స్పష్టం చేశారు. దేశ ప్రజల శక్తి సంబంధి అవసరాలు 2045 వ సంవత్సరాని కల్లా రెట్టింపు అయ్యే అవకాశాలు ఉన్న అంశాన్ని గురించి కూడా ఆయన మాట్లాడారు.

ఈ పెరుగుతున్న అవసరాల ను తీర్చడాని కి గాను భారతదేశం సిద్ధం చేసుకొంటున్న ప్రణాళిక ను గురించి వివరించారు. తక్కువ ఖరీదు లో ఇంధనం లభ్యత కు పూచీ పడేందుకు జరుగుతున్న ప్రయాసల ను గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటిస్తూ, ప్రపంచ స్థాయి లో మూల కారకాలు వ్యతిరేకం గా ఉంటూ వస్తున్నప్పటికీ పెట్రోలు ధర లు దిగి వచ్చిన అతి కొద్ది దేశాల సరసన భారతదేశం నిలచింది; అంతేకాదు, కోట్ల కొద్దీ గృహాల కు విద్యుత్తు సౌకర్యాన్ని అందుబాటు లోకి తీసుకు రావడం ద్వారా ఎలక్ట్రిసిటీ కవరేజీ పరం గా 100 శాతం లక్ష్యాన్ని సాధించింది అని ఆయన వివరించారు. "భారతదేశం తన అవసరాల ను తీర్చుకోవడం ఒక్కటే కాకుండా, ప్రపంచాని కి దిశ ను కూడా చూపెడుతోంది" , అని ప్రధాన మంత్రి అన్నారు.

ఃమౌలిక సదుపాయాల కల్పన కు ఇదివరకు ఎన్నడూ ఎరుగనంత జోరు ను జతపరుస్తున్నట్లు ప్రధాన మంత్రి వివరిస్తూ, మౌలిక సదుపాయాల కల్పన కోసం 11 లక్షల కోట్ల రూపాయల ను ఇచ్చే ప్రస్తావన ఇటీవలి బడ్జెటు లో ఉంది, ఈ నిధుల లో చాలా పెద్ద భాగం శక్తి రంగాని కి దక్కుతుందన్నారు. ఈ సొమ్ము శక్తి అవసరం అయ్యేటటువంటి రైలు మార్గాలు, రహదారి మార్గాలు, జల మార్గాలు, వాయు మార్గాలు లేదా గృహ నిర్మాణం రంగాల లో ఆస్తుల కల్పన కు తోడ్పడుతుంది; అదే జరిగితే భారతదేశం శక్తి సంబంధి సామర్థ్యాన్ని విస్తరించుకోవడం కోసం నడుం బిగిస్తుంది అని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన సంస్కరణల ఫలితం గా దేశీయం గా గ్యాస్ ఉత్పాదన పెరుగుతూ ఉన్నది; శక్తి సంబంధి ప్రాథమిక మిశ్రణం లో గ్యాస్ యొక్క వాటా ను 6 శాతం నుండి 15 శాతాని కి చేర్చేందుకు దేశం యత్నిస్తోంది అని ఆయన అన్నారు. దీని కోసం తదుపరి అయిదారు సంవత్సరాల కాలం లో సుమారు గా 67 బిలియన్ డాలర్ మేరకు పెట్టుబడి పెట్టడం జరుగు తుంది అని ఆయన తెలియ జేశారు.

వృత్తాకార ఆర్థిక వ్యవస్థ, ఇంకా పునర్ వినియోగ భావన లు భారతదేశం యొక్క ప్రాచీన సంప్రదాయాల లో ఒక భాగం గా ఉన్నవే అనే సంగతి ని ప్రధాన మంత్రి చెప్తూ, శక్తి రంగాని కి అయినా సరే ఇదే విషయం వర్తిస్తుంది అన్నారు.

ఈ విశ్వాసాని కి గ్లోబల్ బయో ఫ్యూయల్ అలయన్స్ ప్రతీక గా ఉంటూ, ప్రపంచ వ్యాప్తం గా ప్రభుత్వాల ను, సంస్థల ను మరియు పరిశ్రమల ను ఒకే వేదిక మీదకు తీసుకు వస్తున్నది అని ఆయన అన్నారు. భారతదేశం లో జి-20 సమిట్ జరిగిన కాలం లో ఈ విషయం మొట్టమొదట ప్రస్తావన కు వచ్చింది అని ప్రధాన మంత్రి చెప్తూ, ఈ కూటమి కి సంపూర్ణమైన సమర్థన ప్రాప్తించింది. దాదాపు గా, 22 దేశాలు మరియు 12 అంతర్జాతీయ సంస్థ లు ప్రపంచం లో బయో ఫ్యూయల్స్ యొక్క వినియోగాన్ని ప్రోత్సహించడాని కి ముందుకు వచ్చాయి. అదే కాలం లో, 500 బిలియన్ యుఎస్ డాలర్ విలువైన ఆర్థిక అవకాశాల ను కూడా అవి సృష్టించాయి అని ఆయన వివరించారు.

బయో ఫ్యూయల్ సెక్టరు లో భారతదేశం సాధించిన ప్రగతి ని శ్రీ నరేంద్ర మోదీ ప్రముఖం గా ప్రస్తావిస్తూ, భారతదేశం లో అంగీకారం రేటు వృద్ధి చెందుతోంది అని వెల్లడించారు. ఇథెనాల్ మిశ్రణం ప్రక్రియ 2014 వ సంవత్సరం లో 1.5 శాతం గా ఉన్నది కాస్తా, 2023 వ సంవత్సరం లో చెప్పుకోదగినంత గా 12 శాతాని కి హెచ్చడం తో కర్బన ఉద్గారాల లో తగ్గుదల అనేది రమారమి 42 మిలియన్ మెట్రిక్ టన్నుల కు చేరుకొందన్నారు. "పెట్రోలు లో ఇథెనాల్ ను కలపడాన్ని 2025 సంవత్సరానికంతా 20 శాతాని కి చేర్చాలని ప్రభుత్వం ఒక లక్ష్యాన్ని విధించింది" అని ఆయన అన్నారు. కిందటి సంవత్సరం లో ఇండియా ఎనర్జీ వీక్ సందర్భం లో 80 కి పైగా రిటైల్ అవుట్ లెట్ లలో 20 శాతం ఇథెనాల్ మిశ్రణం ప్రక్రియ మొదలైందని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గుర్తు చేస్తూ, ఆ తరహా అవుట్ లెట్ ల సంఖ్య ప్రస్తుతం 9,000 కు పెరిగిందని తెలిపారు.

'వ్యర్థం నుంచి అర్థం' నిర్వహణ నమూనా ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థల పరివర్తనలో ప్రభుత్వ నిబద్ధతను వివరిస్తూ, సుస్థిర ప్రగతి దిశగా ప్రభుత్వం చేస్తున్న కృషికి ఇదొక నిదర్శనమని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు, "భారతదేశంలో 5000 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు మేం కృషి చేస్తున్నాం" అని వెల్లడించారు. ప్రపంచ పర్యావరణ సమస్యలను ప్రస్తావిస్తూ- "ప్రపంచ



జనాభాలో 17 శాతం భారత్‌లోనే నివసిస్తున్నా ప్రపంచ కర్బన ఉద్గారాల్లో మన దేశం 4 శాతం మాత్రమే" అని ప్రధాని మోదీ వివరించారు. "పర్యావరణపరంగా సానుకూల ఇంధన వనరుల అభివృద్ధిపై దృష్టి సారించడం ద్వారా మన ఇంధన నవ్మేళనాన్ని మరింత మెరుగుపరచేందుకు కట్టుబడి ఉన్నాం" అని ఆయన స్పష్టం చేశారు. దేశంలో 2070 నాటికి నికర శూన్య ఉద్గార లక్ష్యాన్ని సాధించాలని భారత్ సంకల్పించిందని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు.

అలాగే "పునరుత్పాదక ఇంధన స్థాపిత సామర్థ్యం రీత్యా భారత్ నేడు ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలోని మొత్తం వ్యవస్థాపిత ఇంధన సామర్థ్యంలో 40 శాతం శిలాజ ఇంధన వనరుల నుంచి ఉత్పత్తి అవుతోందని తెలిపారు. మరోవైపు సౌరశక్తి ఉత్పాదనలో దేశ పురోగమనాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ- "గత దశాబ్ద కాలంలో భారత సౌరశక్తి వ్యవస్థాపిత సామర్థ్యం 20 రెట్లు పెరిగింది" అని ప్రధాని మోదీ వెల్లడించారు. దీంతో "సౌరశక్తితో అనుసంధానాన్ని ప్రోత్సహించే కార్యక్రమం భారతదేశంలో ఊపందుకుంది'' అని ఆయన తెలిపారు.

ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కోటి ఇళ్లకు పైకప్పుమీద సౌరశక్తి ఉత్పాదన ఫలకాల ఏర్పాటు లక్ష్యంతో కీలక కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. తద్వారా కోటి కుటుంబాలు ఇంధన స్వావలంబన సాధించడమేగాక వారు అదనంగా ఉత్పత్తి చేసే విద్యుత్తును నేరుగా గ్రిడ్ ద్వారా ప్రభుత్వానికి సరఫరా చేయవచ్చునని పేర్కొన్నారు. ఇందుకు తగిన యంత్రాంగాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ మోదీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల పరివర్తనాత్మక ప్రభావాన్ని కూడా ప్రధాని మోదీ విశదీకరించారు. ఈ మేరకు "మొత్తం సౌరశక్తి విలువ శ్రేణిలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయి" అని తెలిపారు.

హరిత ఉదజని రంగంలో భారత్ ప్రగతిని వెల్లడిస్తూ... హైడ్రోజన్ ఉత్పత్తి-ఎగుమతి కూడలిగా మన దేశం మారడానికి మార్గం సుగమం చేస్తూ 'నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్'ను ప్రారంభించామని ప్రధాన మంత్రి తెలిపారు. భారత హరిత ఇంధన రంగం పెట్టుబడిదారులతోపాటు పరిశ్రమలను కూడా తప్పకుండా విజేతలుగా నిలుపుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

ఇంధన రంగంలో అంతర్జాతీయ సహకారంపై భారత్ నిబద్ధతను 'ఇండియా ఎనర్జీ వీక్' కార్యక్రమం ప్రతిబింబిస్తుంది. ఆ మేరకు "ఇది కేవలం భారతదేశ కార్యక్రమం మాత్రమే కాదు... 'ప్రపంచంతో భారత్-ప్రపంచం కోసం భారత్' భావనకు ప్రతీక" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

'మన అనుభవాలను పరస్పరం పంచుకుంటూ ముందుకెళ్దాం.. అత్యాధునిక సాంకేతికతలపై సహకరించుకుందాం.. సుస్థిర ఇంధన అభివృద్ధికి మార్గాన్వేషణ చేద్దాం" అంటూ సుస్థిర ఇంధన అభివృద్ధిలో సహకారం-విజ్ఞానాల ఆదానప్రదానాన్ని ఆయన ప్రతిపాదించారు.

చివరగా- పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యంతో సుసంపన్న భవితను రూపుదిద్దుకోవడంపై ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. "సమష్టి కృషితో మనం సంపన్న, పర్యావరణ సుస్థిర భవిష్యత్తును నిర్మించగలం'' అని పేర్కొంటూ ప్రధాని తన ప్రసంగం ముగించారు.

ఈ కార్యక్రమంలో గోవా గవర్నర్ శ్రీ పి.ఎస్.శ్రీధరన్ పిళ్లై; రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రమోద్ సావంత్; కేంద్ర పెట్రోలియం-సహజ వాయువు శాఖ మంత్రి శ్రీ హర్దీప్ సింగ్ పూరి; పెట్రోలియం-చమురు- సహజవాయువు శాఖ సహాయ మంత్రి శ్రీ రామేశ్వర్ తెలీ తదితరులు పాల్గొన్నారు.

ఇంధన అవసరాలరీత్యా స్వావలంబన సాధించడం ప్రధానమంత్రి దార్శనికతలో కీలకాంశం. ఈ దిశగా ఫిబ్రవరి 6 నుంచి 9 వరకు గోవాలో నిర్వహించే 'ఇండియా ఎనర్జీ వీక్-2024' రూపంలో మరొక ముందడుగు పడింది. ఇది భారతదేశంలో అతిపెద్ద, ఏకైక ఇంధన శక్తి ప్రదర్శన, సదస్సు కావడం గమనార్హం. భారత ఇంధన పరివర్తన లక్ష్యాల సాధన దిశగా ఇంధన శ్రేణి మొత్తాన్నీ ఒకే వేదికపైకి తెచ్చే ఉత్ప్రేరకంగా ఈ సదస్సు ఉపయోగపడుతుంది. ఈ నేపథ్యంలో ప్రపంచ అగ్రశ్రేణి ఆయిల్-గ్యాస్ సంస్థల ముఖ్య కార్యనిర్వహణాధికారులు, నిపుణులతో ప్రధానమంత్రి రౌండ్ టేబుల్ సమావేశం కూడా నిర్వహించారు.

## ఈనెల 10 నుండి బండి సంజయ్ యాత్ర

**-ఎన్నికల జరిగే వరకు కొనసాగించాలని నిర్ణయం**

**-కొండగట్టు వద్ద పూజ చేసి మేడిపల్లి నుండి యాత్ర ప్రారంభం**

**-కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని మండలాల్లో కొనసాగనున్న యాత్ర**

**-గ్రామాల్లో పాదయాత్ర.. ప్రజలతో మమేకం కానున్న బండి సంజయ్**

**-తొలివిడతగా వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల్లో 119 కి.మీల మేరకు కొనసాగనున్న యాత్ర**

కరీంనగర్, ఫిబ్రవరి 6:(నేటినిజం ప్రతినిధి) బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈనెల 10 నుండి మరోసారి యాత్రకు సిద్ధమయ్యారు. ప్రజాహితమే లక్ష్యంగా.... కేంద్ర అభివృద్ధి పథకాలను జనంలోకి తీసుకెళ్లడమే ధ్యేయంగా.... కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంపై తిరిగి కాషాయ జెండా ఎగరేయడమే అంతిమంగా ఈ యాత్ర కొనసాగనుంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని మండలాలను, వీలైనన్ని ఎక్కువ గ్రామాల్లో పాదయాత్ర చేసేలా రూట్ మ్యాప్ ను సిద్ధం చేసుకున్నారు. అందులో భాగంగా కొండగట్టు అంజన్న సన్నిధిలో పూజలు నిర్వహించి మేడిపల్లి కేంద్రం నుండి బండి సంజయ్ తన యాత్రను ప్రారంభించనున్నారు ఈ యాత్ర తొలివిడతలో వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల్లో చేపట్టనున్నారు. సిరిసిల్ల జిల్లాలోని తంగళ్లల్లిలో తొలివిడత ముగింపు సభను నిర్వహించనున్నారు. తొలిదశలో మొత్తం 119 కి.మీల మేరకు యాత్ర చేయనున్నారు. ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో యాత్ర చేయడంతోపాటు అధిక సంఖ్యలో గ్రామాల్లోకి వెళ్లి ప్రజలతో మమేకమవుతారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారు. నరేంద్రమోదీ ప్రభుత్వం గ్రామాల, పట్టణాల అభివృద్ధికి వెచ్చించిన నిధులను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తారు. మరోవైపు యాత్ర సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాలు, మున్సిపాలిటీల మీదుగా యాత్ర చేసేలా రూట్ మ్యాప్ రూపొందిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే వరకు బండి సంజయ్ యాత్రను కొనసాగించేలా బీజేపీ నేతలు షెడ్యూల్ ను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు.

### తొలిరోజు సాగేదిలా..

తొలిరోజు కొండగట్టు అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మేడిపల్లి మండల కేంద్రంలో బండి సంజయ్ పాదయాత్ర ప్రారంభమవుతుంది. అనంతరం కొండాపూర్, రంగాపూర్, భీమారం, మన్నేగూడ, బొమ్మెన, దూలూరు, సిరికొండ, కథలాపూర్ వరకు యాత్ర చేస్తారు. యాత్రలో భాగంగా ఒక గ్రామం నుండి మరో గ్రామానికి వెళ్లే క్రమంలో వాహనంపై వెళతారు. గ్రామాల్లో మాత్రం పాదయాత్ర చేస్తూ ప్రజలతో మమేకమవుతారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సగటున 3 రోజుల చొప్పున యాత్ర చేసేలా రూట్ మ్యాప్ ఖరారు చేశారు. మంగళవారం కరీంనగర్ లోని పద్మశాలి సంఘం భవన్ లో యాత్ర ఏర్పాట్లపై బీజేపీ నాయకులతో సమావేశమయ్యారు. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణతోపాటు పార్లమెంట్ ప్రభారీ మీసాల చంద్రయ్య, కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావుసహా ఆయా జిల్లాల నుండి యాత్రకు సంబంధించి వివిధ విభాగాల బాధ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ?. ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతంతో తెలంగాణలో బీజేపీ రూపురేఖలే మారిపోయాయని, అదే తరహాలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేపట్టే యాత్రతో నియోజకవర్గంలో బీజేపీ తిరుగులేని శక్తిగా ఆవిర్భవించబోతుందన్నారు. ప్రజా సంగ్రామ యాత్ర చేసిన ప్రతి చోటు బీజేపీ బలపడిందని, ఓటింగ్ శాతం కూడా పెరిగిందని బండి సంజయ్ చెప్పారు. తాజాగా చేపట్టే యాత్రతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ రూపు రేఖలే మారిపోతాయని, రాబోయే ఎన్నికల్లో ఎంపీ సీటుతోపాటు స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ పవనాలు వీస్తున్నాయని, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ 17 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో 11 ఎంపీ స్థానాలు బీజేపీ గెలుచుకోవడం తథ్యమని జాతీయ మీడియా, సర్వే సంస్థల నివేదికలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు.

## హైదరాబాద్ మనకు లేకపోవడం వల్ల 1.30 లక్షల కోట్లు నష్టపోయాం-ఏపీ సీఎం జగన్

హైదరాబాద్, ఫిబ్రవరి 6: హైదరాబాద్ నగరం తమకు లేకపోవడం వల్ల పదేండ్లలో రూ.1.30 లక్షల కోట్లు నష్టపోయామని ఏపీ సీఎం జగన్ తెలిపారు. పవర్ హౌస్ లాంటి నగరం తమకు లేకపోవడం వల్లనే వైజాగ్‌పై ఎక్కువగా ఫోకస్ చేస్తున్నామని తెలిపారు. ఏపీ అసెంబ్లీలో మంగళవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సీఎం జగన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విభజనతో పాటు ప్రత్యేక హోదా, రాజధాని అంశాలపై ఏపీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు.

ఃఉమ్మడి రాష్ట్రంలో 60 ఏండ్లు కలిసికట్టుగా ఉండి హైదరాబాద్ నగరాన్ని నిర్మించుకున్నామని ఏపీ సీఎం జగన్ తెలిపారు. అది ఆర్థికపరంగా ఒక పవర్ హౌస్ లాంటిది అని చెప్పారు. ప్రతి రాష్ట్రానికి ఒక ఎకనామిక్ పవర్ హౌస్ ఉండాలని అన్నారు. ప్రతి రాష్ట్రానికి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలు ఉండాలని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రాలకు పవర్ హౌస్ లాంటి మహానగరాలు లేకపోతే రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు ఎప్పటికీ పెరగవని అన్నారు. హైదరాబాద్ నగరం తమతో లేకపోవడం వల్ల భారీగా ఆదాయం నష్టపోవాల్సి వచ్చిందని తెలిపారు. అందుకే అలాంటి ఓ నగరంగా విశాఖపట్నం మారాలని మాటిమాటికి అంటున్నానని తెలిపారు. వైజాగ్‌పై ఎక్కువగా ఫోకస్ చేస్తున్నామని తెలిపారు.

విభజన కారణంగా హైదరాబాద్ లేకపోవడంతో ఆదాయాల పరంగా ఏటా 13వేల కోట్లు నష్టపోయామని ఏపీ సీఎం జగన్ తెలిపారు. ఒకవేళ ఏటా రూ. 13 వేల కోట్లు వచ్చే అవకాశం ఉండి ఉంటే.. దాదాపు పదేండ్లలో 1.30 లక్షల కోట్ల అదనపు ఆదాయం తమ దగ్గర ఉండేదని పేర్కొన్నారు. లక్షా ముప్పై వేల కోట్ల రూపాయల ఆదాయం ఉండి ఉంటే.. రాష్ట్రంలో ఎన్నెన్నో చేసే అవకాశం ఉండేదని అభిప్రాయపడ్డారు. కానీ అన్యాయంగా ఆ వెసులుబాటును మన దగ్గర నుంచి తీసేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డగోలుగా రాష్ట్రాన్ని విడగొట్టడమే కాదు.. ప్రత్యేక హోదా అంశాన్ని కనీసం చట్టంలో కూడా చేర్చలేదని అన్నారు. చట్టంలో ఈ విషయాన్ని పేర్కొని ఉంటే కోర్టుకు వెళ్లి అయినా ప్రత్యేక హోదా తెచ్చుకునేవాళ్లమని స్పష్టం చేశారు.

ఇలా రాష్ట్రాన్ని విభజించడమే కాకుండా.. ప్రత్యేక హోదాను చట్టంలో చేర్చకపోవడంతో చాలా నష్టపోవాల్సి వస్తుందని జగన్ అన్నారు. ఈ కారణంగానే మనపై ఆధారపడే ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే తప్ప.. ప్రత్యేక హోదా దక్కడం ఎండమావిగానే కనిపిస్తుందని వ్యాఖ్యానించారు. అందుకే కేంద్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా కూడా స్పష్టమైన మెజారిటీ రావద్దని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. కనీసం మన సపోర్టుపై ఆధారపడే ప్రభుత్వం వస్తే అయినా రాష్ట్రానికి ప్రత్యేక హోదా దక్కుతుందేమోనని ఆశగా ఉందన్నారు.

## మేడారం జాతరకు 2200 సిటీ బస్సులు..
## ఆరు రోజుల పాటు నగరంలో 450 బస్సులే

హైదరాబాద్, ఫిబ్రవరి 6:సిటీబ్యూరో, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ) : ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహిస్తున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు సిటీ బస్సులను కేటాయిస్తూ ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయం తీసుకున్నది. గ్రేటర్ హైదరాబాద్‌లో సిటి ప్రయాణికుల కోసం తిరిగే 2650 బస్సులలో 2,200 సిటీ బస్సులు మేడారం జాతరకు కేటాయించారు. దీంతో ఈ నెల 20 నుంచి 25 వరకు నగరంలో మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు, ఆర్డీనరీ బస్సులు కనిపించే ప్రసక్తే ఉండదు. కేవలం నగరంలో ఉన్న అద్దె బస్సులే ఉంటాయి. దీంతో ఆ ఆరు రోజుల పాటు నగర ప్రయాణికులు తమ గమ్య స్థానాలకు చేరుకోవడానికి అనేక ఇక్కట్లు ఎదుర్కొనక తప్పదని తెలుస్తుంది. మరో వైపు హైదరాబాద్, సికింద్రాబాద్ వంటి గ్రేటర్ జోన్ నుంచి కూడా లక్షల సంఖ్యలో మేడారం జాతరకు వెళ్లే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సుల పేరుతో అదనపు చార్జీలు వసూలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదనపు చార్జీలు వసూలు చేసే అంశం ప్రభుత్వం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, త్వరలోనే దీనిపై స్పష్టత వస్తుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

## అంగన్‌వాడీల్లో 9 వేల ఖాళీలు.. త్వరలో నోటిఫికేషన్లు !

హైదరాబాద్, ఫిబ్రవరి 6:తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీల భర్తీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 9000 అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టాలని భావిస్తున్నారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ కోసం కార్యాచరణను సిద్ధం చేస్తోంది. ప్రభుత్వం అనుమతించిన వెంటనే జిల్లాల వారీగా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉద్యోగ ప్రకటనలు విడుదల చేయనున్నారు.

గతంలో అంగన్‌వాడీ టీచర్ల పోస్టులకు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణత సాధించాలనే నిబంధన ఉండేది. తాజా మార్గదర్శకాల ప్రకారం.. ఉపాధ్యాయులతో పాటు హెల్పర్లుగా నియమితులైన వారు కనీసం ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. అదేవిధంగా, వయోపరిమితి 18 నుండి 35 సంవత్సరాలు.. 65 సంవత్సరాలు దాటిన తర్వాత వారి సేవలను పొందకూడదు. విద్యార్హత మార్కులు, స్థానికత, ఇంటర్వ్యూ మొదలైన వాటి ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

తెలంగాణలో 35,700 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఒక్కో కేంద్రంలో అంగన్వాడీ టీచర్‌తోపాటు, హెల్పర్ ఉంటారు. గతంలో ఈ పోస్టుల్లో ఎంపికైనవారు రాజీనామా చేయడం, ఇప్పటికే పనిచేస్తున్నవారికి సూపర్ వైజర్లుగా పదోన్నతులు రావడంతో చాలా కేంద్రాల్లో ఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటి భర్తీకి కేంద్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. ఖాళీల్లో 50 శాతం హెల్పర్లకు పదోన్నతులు కల్పించి భర్తీ చేయాల్సి ఉంటుంది. సూపర్‌వైజర్ పోస్టుల్లోనూ 50 శాతం పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలి. ఇందుకు అయిదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న టీచర్లను నిబంధనలకు అనుగుణంగా నియమించాలి.

నేటి కందం- నేటికి అందం

నిస్తంత్రీ యంత్రమ్ములు
దుస్తర వార్తా తతులను దూరమునకు-తం
ద్రుస్తుగ బోగీ నుండియె
ప్రస్తరణ మొనర్చి నిలిపె రైల్వే శాఖన్

(7-2-1915 కదిలే రైలు నుండీ వైర్ లెస్ ద్వారా స్టేషన్ కు సమాచారం మొట్టమొదటిగా అందించిన రోజు)



-రాధశ్రీ
సెల్:9494481210

# ఎర్ర సముద్రంలో ఎడతెగని వివాదాలు.. !

పలు రాజకీయ, భద్రత, ఆర్థిక కారణాలతో హిందూ మహాసముద్రం వివాదాల మంటల్లోకి నెట్టబడుతున్నది. ఇజ్రాయిల్–హమాస్ యుద్ధం, ఎర్ర సముద్ర ప్రాంతంలో వాణిజ్య పడవలపై యెమెన్ హయిథీల డ్రోన్/మిసైల్ దాడులు, యెమెన్‌పై ఆంగ్లో–అమెరికన్ ప్రతీకార దాడులతో హిందూ మహాసముద్రం రక్తసిక్తం అవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. భద్రత, ఆర్థికపరమైన కారణాలతో "గల్ఫ్ ఆఫ్ ఎడెన్" ప్రాంతంలో చెలరేగుతున్న ఘర్షణలతో అరేబియా సముద్రంలో 10కి పైగా యుద్ధ విమానాలను మోహరించే వరకు పరిస్థితులు దిగజారడం విచారకరం. దీనికి తోడుగా మాల్దీవుల విషయంలో భారత్ – చైనాల మధ్య హిందూ మహాసముద్ర ప్రాంతంలో పోటీ పెరగడం కూడా భారత భద్రతకు సవాళుగా మారింది. హిందూ మహాసముద్రం భారత స్వంత ఆస్తి కాదనే స్థాయి వరకు చైనా వాదిస్తున్నది. గత దశాబ్ద కాలంలో ఆగ్నేయ, పశ్చిమ హిందూ మహాసముద్ర ప్రాంతాల్లో చైనా ఆదిపత్య పోరు క్రమంగా పెరగడం ఇండియాకు కూడా ప్రమాదకరంగా మారుతున్నది. జనవరి 8 – 13, 2024ల్లో మాల్దీవుల అధ్యక్షుడు మెయిజ్జూ చైనా పర్యటన, ఇటీవల భారత్ – మాల్దీవుల మధ్య నెలకొన్న వివాదాలు, మార్చి 15 లోపు భారత సైన్యాన్ని మల్దీవుల నుంచి ఉపసంహరించుకోవలసిందిగా ఆ దేశ అధ్యక్షుడు కోరడం వరకు పరిస్థితులు దిగజారడం చూస్తున్నాం.

చైనా ఆదిపత్య ధోరిణి:

చైనాకు చెందిన పరిశోధన నావ మాల్దీవులకు చేరడం కూడా భారత భద్రతకు ముప్పుగా పరిణమిస్తున్నది. మాల్దీవుల సార్వభౌమత్వ పరిరక్షణ కూడా తమ కనీస బాధ్యత అన్నట్లుగా చైనా పేర్కొంటున్నది. చైనా ప్రతిపాదిత "బెల్ట్–అండ్–రోడ్" పథకంతో పాటు మాల్దీవులు ఆర్థిక సహాయం కోసం చైనాకు దగ్గర అవుతున్నట్లు కనిపిస్తున్నది. పశ్చిమ హిందూ మహాసముద్ర ప్రాంతంలో గత 2,3 నెలలుగా ఇరాన్ సహాయంతో యెమెన్‌కు చెందిన హయిథీలు పలు వాణిజ్య నావలపై దాడి చేయడంతో సరుకులు/చమురు రవాణాలకు భారత్ లాంటి దేశాలు ఆర్థిక భారం పెరిగే మరో దూర ప్రత్యామ్నాయ సముద్ర మార్గాలను చూసుకోవడం, రవాణా ఖర్చులు భారీగా పెరగడం జరుగుతోంది. యూఎస్, యూరోప్, ఆఫ్రికాలతో భారత్, చైనా లాంటి దేశాల అంతర్జాతీయ సముద్ర మార్గ బంధాలకు ఎర్ర సముద్రం, సూయజ్ కెనాల్ ప్రాంతం అనాదిగా ఉపయోగపడుతూ వస్తున్న విషయం మనకు తెలుసు.

చైనా ఆర్థిక సహాయంతో పొరుగు దేశాలను అక్కున చేర్చుకునే కుయుక్తులు:

దీనికి తోడుగా అనేక ఏండ్ల తర్వాత సౌథీ, ఇరాన్‌లో చైనా ఒప్పందాలను చేసుకోవడం కూడా రానున్న రోజుల్లో ఆయా ప్రాంతాల భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులు రావచ్చని అంచనా వేస్తున్నారు. ఇజ్రాయిల్–పాలస్తీనా యుద్ధం ముగించడానికి యూఎస్‌పై ఒత్తిడి పెంచడానికి ఎర్ర సముద్ర జలాలను వివాదంలోకి లాగడానికి చైనా దోహదపడుతున్నట్లు తోస్తున్నది. చైనా విదేశాంగ మంత్రి ఇటీవల ఆఫ్రికా, ఈజిప్ట్ దేశాలను సందర్శించడంతో వారి మధ్య దౌత్య సంబంధాలు పటిష్టపడే అవకాశాలు కూడా ఉన్నాయని అంచనా. గత రెండేళ్లలో ఈజిప్ట్‌కు చైనా 16 బిలియన్ డాలర్లు, భారత్ 5 బిలిమన్ డాలర్ల ఆర్థిక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలను ఏర్పరచుకున్నాయి. 2021 – 22లో ఆఫ్రికాతో భారత్ 83 బిలియన్ డాలర్ల ఒప్పందాలు చేసుకోగా 282 బిలియన్ డాలర్ల ఒప్పందాలను చైనా చేసుకోవడం గమనించాల్సిన అంశం. ఆర్థిక సంబంధాల్లో భారత్ కన్న చైనా సంబంధాలు పటిష్టంగానే కనిపిస్తున్నాయి. ఇటీవల భారత విదేశాంగ శాఖ మంత్రి ఆఫ్రికా పర్యటనతో రెండు దేశాల మధ్య నూతన బంధం బలపడనున్నట్లు తెలియజేయడం ముదావహం.

మూడవ ప్రపంచ యుద్ధానికి బీజాలు పడుతున్నాయా !

హిందూ మహాసముద్ర దేశాల మధ్య నెలకొన్న వివాదాలను ఆసరాగా తీసుకొని చైనా ఆయా దేశాలతో దౌత్య ఆర్థిక సంబంధాలను పటిష్ట పరుచుకోవడంతో ఆఫ్రికా, మల్దీవులు చైనాకు దగ్గర కావడం భారత భద్రతకు ముప్పుగా మారవచ్చని తెలుస్తున్నది. నేడు యూఎస్, చైనా సూపర్ పవర్ల మధ్య నెలకొన్న ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణంలో భారత్ లాంటి అనేక దేశాలు అంతర్జాతీయ ఒత్తిడికి గురి కావడం, ఆయా ప్రాంతాల్లో విభేధాల అగ్నికి ఆజ్యం పోయడంతో మూడో ప్రపంచ డిజిటల్ యుద్ధం ముంగిట ప్రపంచ దేశాలు నిలవడం విచారకరం. దేశాల మధ్య వివాదాలను పరిష్కరించే ఐరాస వేదిక ప్రేక్షకుల పాత్ర వహించడంతో శాంతియుత వాతావరణం నెలకొనడం కష్టంగా కనిపిస్తున్నది. ఏ రెండు దేశాల మధ్య పోరు జరిగినా ప్రపంచ మానవాళిపై వాటి ప్రభావం పడుతున్నట్లు నేడు కొనసాగుతున్న ఉక్రెయిన్ – రష్యా, ఇజ్రాయిల్ – హమాస్ యుద్ధాలు రుజువు తేస్తున్నాయి.

దేశాల మధ్య విభేదాలను చల్లబరిచే అంతర్జాతీయ యంత్రాంగం మరొకటి అవసరం కానుందని కూడా నిపుణులు అభిప్రాయపడే స్థాయికి ప్రపంచ దేశాలు దిగజారడం చూస్తున్నాం. యుద్ధ క్రీడతో రక్తపాతం, మానవ వినాశనం మాత్రమే జరుగుతుందని కూడా నేటి యుద్ధ వాతావరణ పరిస్థితులు రుజువు చేస్తున్నాయి.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# మా ప్రభుత్వం మూడోదఫాలో వెయ్యేళ్లు వర్ధిల్లే భారతావనికి పునాదులు వేస్తుంది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చకు లోక్‌సభలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ సమాధానమిచ్చారు. కొత్త పార్లమెంటు భవనంలో ప్రసంగించేందుకు రాష్ట్రపతి వస్తుండగా, ఆమెతోపాటు వెంట వచ్చిన సభ్యులందరికీ సగర్వంగా, సగౌరవంగా మార్గదర్శనం చేసిన సెంగోల్ గురించి ప్రధాని తన ప్రసంగంలో ముందుగా ప్రస్తావించారు. ఈ వారసత్వం సభ గౌరవాన్ని ఎంతగానో ఇనుమడింపజేస్తుందని ఆయన పేర్కొన్నారు. అలాగే 75వ గణతంత్ర దినోత్సవం, కొత్త పార్లమెంట్ భవనం, సెంగోల్ రాక ఏకకాలంలో సంభవించిన అత్యంత ప్రభావశీల సంఘటనలని ప్రధాని మోదీ అభివర్ణించారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానం మీద చర్చ సందర్భంగా తమ ఆలోచనలు, అభిప్రాయాలను వెలిబుచ్చిన సభ్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రపతి ప్రసంగం వాస్తవాల ఆధారంగా రూపొందించిన భారీ పత్రమని, ఇది భారత పురోగమన వేగాన్ని, స్థాయిని సూచిస్తున్నదని ప్రధాని నొక్కిచెప్పారు. అలాగే నారీ శక్తి, యువశక్తి, పేదలు, అన్నదాతలనే నాలుగు స్తంభాల ప్రగతి, బలోపేతం ద్వారానే దేశం వేగంగా అభివృద్ధి చెందగలదనే వాస్తవాన్ని ఈ ప్రసంగం స్పష్టం చేసిందన్నారు. ఈ నాలుగు స్తంభాల బలోపేతం ద్వారా దేశం వికసిత భారత్‌గా మారడంలో అనుసరించాల్సిన మార్గాన్ని ఈ ప్రసంగం నిర్దేశిస్తుందని ఆయన అన్నారు.

దేశంలో బలమైన ప్రతిపక్షం ఉండాల్సిన ఆవశ్యకతను ప్రధాని నొక్కిచెప్పారు. అయితే వారసత్వ రాజకీయాలు భారత ప్రజాస్వామ్యానికి ఆందోళన కారకాలుగా పరిణమించాయని విచారం వ్యక్తం చేశారు. అనువంశిక రాజకీయాలకు అర్థం వివరిస్తూ– ఒక కుటుంబం నడిపించే రాజకీయ పార్టీ ముందుగా తన సభ్యులకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అలాగే ఆ కుటుంబ సభ్యులే అన్ని నిర్ణయాలూ తీసుకుంటారని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో, సొంత బలంతో పార్టీకి వెన్నుదన్నుగా ముందుకు సాగే అనేకమంది సభ్యులకన్నా, వంశపారంపర్య రాజకీయానికే పరిగణన ఉంటుందని ప్రధాని మోదీ వివరించారు. అయితే, "దేశానికి సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చిన యువకులందరినీ నేను స్వాగతిస్తున్నాను" అని పేర్కొన్నారు. వారసత్వ రాజకీయాలతో ప్రజాస్వామ్యానికి ఎంతో ముప్పు వాటిల్లగలదని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో ఒకరకమైన దుష్ట సంస్కృతి ఆవిర్భవించడంపై విచారం వ్యక్తం చేస్తూ– దేశంలో సంభవిస్తున్న పరిణామాలు ఒక వ్యక్తికి పరిమితం కాదని, ప్రతి పౌరునికీ సంబంధించినవని ప్రధాని స్పష్టం చేశారు.

నేడు యావత్ ప్రపంచం ప్రశంసిస్తున్న భారత బలమైన ఆర్థిక వ్యవస్థ గురించి ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో "ప్రస్తుత ప్రభుత్వ మూడో దఫాలో భారత్ ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించగలదని మోదీ హామీ ఇస్తున్నాడు" అని ధీమాగా ప్రకటించారు. జి–20 శిఖరాగ్ర సదస్సు విజయం ఆధారంగా భారతదేశంపై ప్రపంచ దేశాల ఆలోచనలు, దృక్పథాలను అంచనా వేయవచ్చునని ఆయన అన్నారు. దేశాన్ని సౌభాగ్య పథాన నడపడంలో ప్రభుత్వ పాత్రను నొక్కిచెబుతూ– లోగడ 2014లో ఆనాటి ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్, అప్పటి ఆర్థిక మంత్రి ప్రకటనలను ప్రధాని మోదీ ఉటంకించారు. అప్పట్లో 'జిడిపి' పరిమాణపరంగా భారత్ 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని ప్రకటించగా, నేడు 5వ స్థానానికి చేరుకుందని గుర్తుచేశారు. అలాగే రాబోయే 3 దశాబ్దాలలో అమెరికా, చైనాల తర్వాత భారతదేశం ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఆనాటి ఆర్థికశాఖ మంత్రి ప్రకటించినట్లు కూడా తెలిపారు. కానీ, "ఇప్పుడు... ప్రస్తుత ప్రభుత్వ మూడోదఫాలోనే భారతదేశం ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించగలదని నేను దేశానికి హామీ ఇస్తున్నాను" అని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు.

ప్రస్తుత ప్రభుత్వ పని వేగాన్ని, దాని భారీ లక్ష్యాలు–సాహసోపేత నిర్ణయాలను ప్రపంచం మొత్తం గమనిస్తోందని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. గ్రామీణ పేదలకు 4 కోట్లు, పట్టణ పేదలకు 80 లక్షల వంతున ప్రస్తుత ప్రభుత్వం పక్కా ఇళ్లు నిర్మించిందని ఆయన సభకు వెల్లడించారు. అలాగే గత 10 సంవత్సరాల్లో 40,000 కిలోమీటర్ల మేర రైలు మార్గాల విద్యుదీకరణ సాధించిందని, 17 కోట్ల అదనపు గ్యాస్ కనెక్షన్లు జారీచేసిందని, పారిశుద్ధ్య విస్తరణ 40 నుంచి 100 శాతానికి పెరిగిందని వివరించారు. దురదృష్టవశాత్తూ గత ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంపై అరకొరగా మాత్రమే శ్రద్ధ చూపాయని ప్రధాని విచారం వెలిబుచ్చారు. అంతేకాకుండా నాటి ప్రభుత్వాలు ప్రజలను విశ్వసించలేదని పేర్కొన్నారు. కానీ, నేటి ప్రభుత్వం పౌరుల శక్తిసామర్థ్యాలను పునరుద్ఘాటిస్తున్నదని ప్రధానమంత్రి చెప్పారు. "తొలిదఫాలో మేము గత ప్రభుత్వ కాలపు లోటుపాట్లను పూడ్చాం. మలిదఫాలో నవ భారతానికి పునాది వేశాం... మూడోదఫాలో వికసిత భారత్ ప్రగతిని పరుగులు పెట్టిస్తాం" అని ప్రకటించారు.

తమ ప్రభుత్వం తొలిదఫాలో అమలు చేసిన పథకాల జాబితాను ప్రధానమంత్రి సభకు వివరించారు. ఈ మేరకు స్వచ్ఛ భారత్, ఉజ్వల, ఆయుష్మాన్ భారత్, బేటీ బచావో–బేటీ పఢావో, సుగమ్య భారత్, డిజిటల్ ఇండియా, వస్తుసేవల పన్ను (జీఎస్టీ)ల గురించి ప్రస్తావించారు. ఇక రెండో దఫాలో ఆర్టికల్ 370 రద్దు, నారీ శక్తి వందన్ అధినియం, భారతీయ న్యాయ సంహితకు ఆమోదం, 40,000కుపైగా కాలం చెల్లిన చట్టాల రద్దు, వందే భారత్/నమో భారత్ రైళ్ల ప్రారంభం వంటి వినూత్న కార్యక్రమాలకు దేశమే ప్రత్యక్ష సాక్షిగా నిలిచిందని ప్రధాని మోదీ అన్నారు. అలాగే ఉత్తరం నుంచి దక్షిణం వరకు, తూర్పు నుంచి పడమర దాకా స్తంభించిన ప్రాజెక్టులన్నీ సకాలంలో పూర్తికావడాన్ని ప్రజలు ప్రజలు ప్రత్యక్షంగా చూశారన్నారు. మరోవైపు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా కనీస సౌకర్యాలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తేవడంలో ప్రభుత్వ అంకితభావంతో సత్సంకల్పంతో కృషి చేసిందని ఆయన వివరించారు. రామ మందిర ప్రతిష్ఠాపన గురించి ప్రధాని మోదీ మాట్లాడుతూ– అయోధ్యలోని రామాలయం భారతీయ సుసంపన్న సంస్కృతి, సంప్రదాయాలకు ఇది నిరంతరం శక్తినిస్తూనే ఉంటుందన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం మూడో దఫాలో కీలక నిర్ణయాలపై దృష్టి సారిస్తుందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. "మా ప్రభుత్వం మూడోదఫాలో వెయ్యేళ్లు వర్ధిల్లే భారతావనికి పునాదులు వేస్తుంది"అని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలోని 140 కోట్ల మంది పౌరుల సామర్థ్యాలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ– గత 10 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తులయ్యారని గుర్తుచేశారు. పేదలకు సరైన వనరులు, ఆత్మగౌరవం కల్పిస్తే పేదరిక నిర్మూలన సాధ్యమేనని పునరుద్ఘాటించారు. అందుకే 50 కోట్ల మంది పేదలకు సొంత బ్యాంకు ఖాతాలు, 4 కోట్ల మందికి సొంత ఇళ్లు, 11 కోట్ల మందికి కొళాయిల ద్వారా నీటి సరఫరా, 55 కోట్ల మందికి ఆయుష్మాన్ కార్డులు ఉన్నాయని, 80 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు అందుతున్నాయని శ్రీ మోదీ ఏకరవు పెట్టారు. మరోవైపు 'పిఎం స్వానిధి' పథకం కింద వడ్డీరహిత రుణాలు పొందుతున్న వీధి వ్యాపారులను ఆయన గుర్తుచేశారు. అలాగే విశ్వకర్మ యోజన కింద హస్తకళాకారులు, చేతివృత్తులవారు సహాయం పొందుతున్నారని తెలిపారు. పిఎం జన్మన్ యోజన కింద ప్రత్యేకించి, దుర్బల గిరిజన వర్గాలు లబ్ధి పొందుతున్నాయని చెప్పారు. సరిహద్దులలోని గ్రామాల అభివృద్ధి కోసం ఉజ్వల గ్రామాల పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. చిరుధాన్యాల ఉత్పాదకత పెంపుపై దృష్టి సారించడంతోపాటు స్థానికం కోసం నినాదంతో కుటీర పరిశ్రమలకు చేయూత, ఖాదీ రంగం బలోపేతం వగైరా చర్యలను కూడా వివరించారు.

శ్రీ కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న పురస్కార ప్రదానం గురించి కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. గత ప్రభుత్వాలు అంతటి మహనీయుడితో అగౌరవంగా వ్యవహరించాయని పేర్కొన్నారు. ఆ మేరకు 1970 దశకంలో శ్రీ ఠాకూర్ బీహార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు సాగిన కుటిల ప్రయత్నాలను ఆయన గుర్తుచేశారు.

దేశంలోని నారీ శక్తి సాధికారత దిశగా ప్రభుత్వం చేసిన కృషిని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. అయితే, "భరతమాత పుత్రికలకు తలుపులు మూసే రంగమేదీ నేడు దేశంలో లేదు. వారు యుద్ధ విమానాలను కూడా నడిపిస్తున్నారు... సరిహద్దులను సురక్షితంగా ఉంచుతున్నారు" అని ప్రధాని సగర్వంగా ప్రకటించారు. దేశంలో 10 కోట్ల మందికిపైగా సభ్యులున్న, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే మహిళా స్వయం సహాయ సంఘాల సామర్థ్యాలపై ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే సంవత్సరాల్లో వీరిలో 3 కోట్ల మంది లక్షాధికారి సోదరీమణులుగా రూపొందడాన్ని దేశం చూడగలదని ప్రధాని మోదీ అన్నారు. అలాగే ఆడపిల్లల పుడితే వేడుక చేసుకునే విధంగా వచ్చిన సానుకూల మార్పుపై హర్షం వ్యక్తం చేశారు. మహిళలకు జీవన సౌలభ్యం దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు.

రైతు సంక్షేమం గురించి ప్రధాని ప్రస్తావిస్తూ– గత ప్రభుత్వాల హయాంలో వ్యవసాయ వార్షిక బడ్జెట్ రూ.25,000 కోట్లు కాగా, ఇప్పుడు రూ.1.25 లక్షల కోట్లకు పెంచామని ప్రధాని తెలిపారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు రూ.2,80,000 కోట్లు, పీఎం పంటల బీమా పథకం కింద రూ.30,000 ప్రీమియంపై 1,50,000 కోట్లు చెల్లించినట్లు గుర్తుచేశారు. మత్స్య/పశు సంవర్ధక వ్యవహారాల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, మత్స్యకారులకు పీఎం కిసాన్ క్రెడిట్ కార్డులు తదితర అంశాలను కూడా ఆయన ప్రస్తావించారు. గాలికుంటు వ్యాధి నివారణ ద్వారా జంతువుల ప్రాణరక్షణ కోసం 50 కోట్ల టీకాలు వేసినట్లు ఆయన పేర్కొన్నారు. యువతరం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ద్వారా వారికి అపార అవకాశాలు అందివచ్చాయని ప్రధాని తెలిపారు. అదేవిధంగా అంకుర సంస్థల యుగం పరిఢవిల్లడం, యూనికార్న్ సంస్థల సంఖ్యలో పెరుగుదల, డిజిటల్ సృష్టికర్తల ఆవిర్భావం, గిఫ్ట్ ఆర్థిక వ్యవస్థ తదితరాల గురించి కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. భారత్ ఇవాళ ప్రపంచంలో అగ్రగామి డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా ఉందని చెప్పారు. ఇది దేశ యువతకు అనేక కొత్త అవకాశాలను సృష్టిస్తుందని ప్రధాని నొక్కిచెప్పారు. మరోవైపు మన దేశంలో మొబైల్ తయారీ రంగం విస్తరణ, చౌక డేటా లభ్యతలను కూడా ఆయన స్పృశించారు. భారత పర్యాటక రంగం, విమానయాన రంగాల్లో వృద్ధిని కూడా ఆయన గుర్తుచేశారు. దేశ యువతకు ఉపాధి అవకాశాలు, సామాజిక భద్రత కల్పనలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కూడా ప్రధాని మోదీ నొక్కిచెప్పారు.

దేశంలో 2014కు ముందు గడచిన 10 ఏళ్లలో మౌలిక సదుపాయాల కల్పన బడ్జెట్ రూ.12 లక్షల కోట్లుకాగా, గత 10 ఏళ్లలో రూ.44 లక్షల కోట్లకు పెరిగిందని ప్రధాని మోదీ సభకు తెలియజేశారు. సరైన వ్యవస్థలు, ఆర్థిక విధానాల రూపకల్పనతో దేశాన్ని ప్రపంచ పరిశోధన–ఆవిష్కరణల కూడలిగా మార్చడంలో యువతను ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు. ఇంధన రంగంలో దేశాన్ని స్వయం సమృద్ధం చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రముఖంగా ప్రస్తావించారు. హరిత ఉదజని, సెమీకండక్టర్స్ రంగాల్లో పెట్టుబడుల రీత్యా భారత్ ముందంజలో ఉండటాన్ని కూడా ప్రధానమంత్రి స్పృశించారు.

దేశంలో ధరల పెరుగుదల గురించి ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ– 1974లో ద్రవ్యోల్బణం 30 శాతంగా ఉండేదని గుర్తుచేశారు. రెండు యుద్ధాలు, కరోనావైరస్ మహమ్మారి విజృంభణ మధ్య దేశంలో ధరల పెరుగుదలను అదుపులో ఉంచడంపై నేటి ప్రభుత్వ ఘనతేనని ఆయన ప్రశంసించారు. ఇక దేశంలో ఇంతకుముందు నానా రకాల కుంభకోణాలపై సభలో చర్చలు సాగడాన్ని ప్రధాని మోదీ గుర్తుచేశారు. గత ప్రభుత్వాల కాలంలో 'పీఎంఎల్ఏ' కింద కేసుల సంఖ్య రెండు రెట్లు పెరిగిందని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసిన ఆస్తుల విలువ రూ.5,000 కోట్ల నుంచి లక్ష కోట్లకు పెరిగిందని ఆయన పేర్కొన్నారు. "ఇలా జప్తు చేసిన నిధులన్నీ పేదల సంక్షేమం కోసం ఉపయోగించబడ్డాయి" అని వెల్లడించారు. ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రూ.30 లక్షల కోట్లకు పైగా పంపిణీ చేసినట్లు తెలిపారు.

అవినీతిపై తుదిశ్వాస దాకా పోరాడతామని ప్రతిజ్ఞ చేసిన ప్రధానమంత్రి– "దేశాన్ని దోచుకున్న వారు మూల్యం చెల్లించక తప్పదు" అని హెచ్చరించారు. దేశంలో శాంతిభద్రతలు నెలకొల్పేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఆయన చెప్పారు. ఉగ్రవాదాన్ని ఎంతమాత్రం సహించేది లేదన్న భారత్ విధానాన్ని అనుసరించాల్సిన బాధ్యత ప్రపంచంపై ఉందని పునరుద్ఘాటించారు. వేర్పాటువాద భావజాలాన్ని ఖండిస్తూ– భారత రక్షణ దళాల శక్తిసామర్థ్యాలపై ఆయన గర్వం, విశ్వాసం వెలిబుచ్చారు. జమ్ముకశ్మీర్‌లో ప్రస్తుత పరిణామాలపైనా ఆయన హర్షం వ్యక్తం చేశారు.

దేశాభివృద్ధి కృషిలో భుజం కలిపి పనిచేసేందుకు ముందుకు రావాలని ప్రధాని మోదీ సభ్యులను కోరారు. ఈ మేరకు "భరతమాత సహా 140 కోట్లమంది పౌరుల ప్రగతి కోసం మీ మద్దతు కోరుతున్నాను" అని విజ్ఞప్తి చేస్తూ ఆయన తన ప్రసంగం ముగించారు.

# గ్రామీస్‌లో'ఉత్తమ గ్లోబల్ మ్యూజిక్' పురస్కారాన్ని శ్రీ జకీర్హుస్సేన్ అభినందనలను తెలిపిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:'బెస్ట్ గ్లోబల్ మ్యూజిక్' కేటగిరి లో ఇచ్చే గ్రామీ అవార్డు ను గెలుచుకొన్నందుకు గాను సంగీతకారులు శ్రీయుతులు ఉస్తాద్ జకీర్ హుస్సేన్, రాకేశ్ చౌరసియా, శంకర్ మహదేవన్, సెల్వగణేశ్. వి మరియు గణేశ్ రాజగోపాలన్ లకు అభినందనల ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న తెలియ జేశారు.

'శక్తి' అనే పేరు ను కలిగి ఉన్నటువంటి వారి బ్యాండు ఒక ఫ్యూజన్ మ్యూజిక్ గ్రూపు గా పనిచేస్తోంది. 'దిస్ మూమంట్' కు గాను ఈ యొక్క ప్రతిష్ఠాత్మకమైనటువిం అవార్డు ను ఈ బ్యాండు గెలుచుకొంది.

వారి యొక్క అసాధారణమైనటువంటి ప్రతిభ మరియు సంగీతం పట్ల వారికి గల సమర్పణ భావాలు ప్రపంచ వ్యాప్తం గా ఎంతో మంది యొక్క మనస్సుల ను గెలుచుకొని, భారతదేశానికి గర్వకారణం అయ్యాయి అని ప్రధాన మంత్రి అన్నారు.

సంగీతకారులు శ్రీయుతులు ఉస్తాద్ జకీర్ హుస్సేన్, రాకేశ్ చౌరసియా, శంకర్ మహదేవన్, సెల్వగణేశ్. వి మరియు గణేశ్ రాజగోపాలన్ లారా, గ్రామీస్ లో మీ యొక్క బ్రహ్మాండమైన సాఫల్యానికి గాను ఇవే అభినందన లు. మీ యొక్క అసాధారణమైనటువంటి ప్రతిభ మరియు సంగీతం పట్ల వారికి గల సమర్పణ భావాలు ప్రపంచ వ్యాప్తం గా ఎంతో మంది యొక్క మనస్సుల ను గెలుచుకొన్నాయి. భారతదేశం గర్వపడుతున్నది. ఈ కార్యసాధన లు మీరు పెడుతున్నటువంటి కఠోర శ్రమ కు ఒక ప్రమాణం గా ఉన్నాయి. ఈ కార్యసాధన పెద్దవైన కలల ను కనేందుకు మరియు సంగీతం లో రాణించేందుకు నవ తరం కళాకారుల కు కూడాను ప్రేరణ ను అందించగలదు." అని పేర్కొన్నారు.

# డిజి యాత్ర ద్వారా ప్రయాణీకులను వ్యక్తిగతంగా గుర్తించదగిన సమాచారం డేటా కేంద్ర నిల్వ ఉండదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:డిజియాత్ర సెంట్రల్ ఇకోసిస్టమ్ (డిసైసిఇ–డిజియాత్ర కేంద్ర పర్యావరణ వ్యవస్థ) నమూనా/ డిఫాల్ట్ ను గోప్యత అన్న ప్రాథమిక సిద్ధాంతాలపై నిర్మించడం జరిగింది. ఇందులో ప్రయాణీకులను వ్యక్తిగతంగా గుర్తించదగిన సమాచారం (పిఐఐ) డేటా కేంద్ర నిల్వ లేదు.

డేటా గోప్యత, భద్రతా ప్రమాణాలకు కట్టుబడి ఉండేలా డిజీ యాత్ర ప్రక్రియలు సిఇఆర్‌టి– అంతర్గతంగా నియమించిన ఏజెన్సీల ఆడిట్ లు, ధృవీకరణలకు లోబడి ఉంటాయి.

డిజి యాత్ర కేంద్ర పర్యావరణ వ్యవస్థను డిజి యాత్ర ఫౌండేషన్ నిర్వహిస్తుంది.

ఇది కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 8 ప్రకారం రూపొందించిన లాభాపేక్ష లేని కంపెనీ కనుక సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) పరిధిలోకి రాదు.

డిజి యాత్ర మార్గదర్శకాలను డిజిసిఏ (డైరెక్టొరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్) 18.04.2022న ఏరోనాటికల్ ఇన్ఫర్మేషన్ సర్క్యులర్ (ఎఐసి) నెం. 09/2022 ద్వారా జారీ చేయడం జరిగింది.

# ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి -జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్, ఫిబ్రవరి 6: (నేటినిజం ప్రతినిధి): ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని జిల్లా ప్రజల వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలియజేశారు. మంగళవారం కలెక్టర్ చాంబర్లో జిల్లా అధికారుల తో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని గురించి పట్టణాలలో , మండలంలో స్వయం సహాయక బృందాలు, పట్టణాభివృద్ధి సంస్థ రిసోర్స్ పెర్సన్స్ ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలనీ అధికారులను ఆదేశించారు . చేతివృత్తుల వారి సంఖ్య గణనీయంగా ఉన్నదని, కమ్మరి కుమ్మరి ,వడ్రంగి ,మంగలి ,చాకలి, వడ్డెర ,అవసలి ,కంసాలి ,కులవృత్తుల వంశ పారంపర్యం గా కొనసాగిస్తున్న వారందరినీ విశ్వకర్ములు గా పిలుస్తున్నామని , ఈ క్రమంలో 18 కులవృత్తుల వారి జీవితాల్లో వెలుగు నింపడమే ఈ పథకం యొక్క ఉద్దేశం అని అన్నారు.

ప్రధానమంత్రి విశ్వకర్మ ఓ సరికొత్త పథకమని దీని ప్రారంభించడంలో ముఖ్య ఉద్దేశం చేతివృత్తుల వారందరినీ కళా నైపుణ్యం కాలాను గుణంగా వారి ఉత్పత్తులు వాటి ప్రత్యేకతలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని అన్నారు . స్వయం ఉపాధిగా తమ తమ వృత్తిలో చేతి పనిముట్లు ఉపయోగిస్తూ జీవించే వడ్రంగి పనులవారు ,ఇనుప పనిముట్లు చేసే కమ్మరి ,కంసాలి వారు ,చర్మకార వృత్తిలో ని మోచీలు ,వీధుల్లో తిరుగుతూ తాళాలు ఇతర మరమతులు చేసేవారు, బీట కమ్మరీ, బంగారు, వెండి తయారు చేసే అవసలివారు , కుండలు చేసే కుమ్మరి, బుట్టలల్లే మేదరి వారు, ఇంటి నిర్మాణ పనుల్లో ఉండే ఉప్పరి వారు, పొరకలు, తట్టలు చేసే ఎరుకల వారు ,బొమ్మలు చేసేవారు, చాకలి, మంగలి ,పువ్వులు అల్లే వారు, దర్జీ , చేపలు పట్టే వలలు తయారు చేసేవారు ,మొత్తం 18 కులవృత్తులు ఈ పథకానికి అర్హులు అని తెలియజేశారు . పనిముట్లకు ప్రోత్సాహకం గా 15,000 రూపాయలు అందించడం తో పాటు గుర్తింపు కార్డ్, ధృవీకరణ పత్రం అందజేస్తారని తెలిపారు . మొదటి విడత లక్ష రూపాయల వరకు రుణసదుపాయం గా అందజేస్తారని తిరిగి 18 మాసాలలో చెల్లించాలని ,రెండవ విడత రెండు లక్షల వరకు లోన్ అందజేస్తారని, 36 నెలల్లో తిరిగి చెల్లించాలని పేర్కొన్నారు. పి ఏం స్వనిధి , ముద్ర , పి ఏం ఇ జి పి ద్వారా లోన్ పొంది తిరిగి చెల్లించ డడం లో విఫలమైన వారికీ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి అనర్హులని తెలిపారు .

నైపుణ్యం పెంపు దాల, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహకం వ్యాపార అవకాశాల పెంపుదలకు సంబంధించిన ముఖ్యంశాలు ఉంటాయి . పిఎం విశ్వకర్మ పోర్టల్ లో వివరాలు పొందుపర్చారని తెలిపారు. సాంప్రదాయ కళలకు నైపుణ్యానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిరంతరం సంభవిస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని ,ఆధునిక పద్ధతులతో శిక్షణ 5 రోజులు నుండి ఏడు రోజుల పాటు శిక్షణ అందిస్తారని , శిక్షణ పొందినవారికి రోజుకు 500 స్టైపనీడ్ అందిస్తారని , ప్రాథమిక కళ నైపుణ్య శిక్షణ, ఆధునిక కళ నైపుణ్యం పెంపు కోసం 15 రోజుల పైచిలుకు శిక్షణ ప్రతిరోజు 500 స్టైపనీడ్ ను అందిస్తారని తెలిపారు. శిక్షణ పొందిన వారికీ నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ధృవీకరణ లను అందజేస్తారని అన్నారు . ఆధార్ కార్డు , బ్యాంకు ఖాతా , రేషన్ కార్డు తో , డిజిటల్ సేవా కేంద్రాలలో ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు . గ్రామపంచాయతీ లేదా మున్సిపల్ వారి వివరాలను ధృవీకరిస్తారు. జిల్లా అమలు కమిటీ ఆమోదముద్ర వేస్తుంది .ఎమ్ ఎస్ ఎం ఈ, ఎం ఎస్ డి ఇ బ్యాంకు, తదితర అధికారులతో కూడిన కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శైలేష్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కృష్ణమూర్తి, డి ఆర్డి ఓ శ్రీనివాస్ ,పిడి మెప్మా ఇందిరా, డి పి ఓ సాయి బాబా ,లేబర్ అధికారి రవీందర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలకి కి డిపాజిట్లు గల్లంతు ఖాయం

## – బిజెపి మాజీ ఎంఎల్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



హైదరాబాద్ ఫిబ్రవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్);పల్లెకు పోదాం, బస్తీలో ఉందాం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఉప్పల్ బిజెపి మాజీ శాసనసభ్యుడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ . చర్లపల్లి డివిజన్లోని పలు బస్తీలలో పర్యటించి యువకుల ను మహిళలను వ్యాపారవేత్తలతో పాటు అనేకమంది పౌరులను కలిసి నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్యక్రమాలను వివరించి వారి యొక్క అనుభవాన్ని కూడా తెలుసుకోవడం జరిగింది సందర్భంగా పలువురు నమోవ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వికసిద్భారత్నర్లుగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పాలు ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో సీట్ చేస్తుందని కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకి కి డిపాజిట్లు గల్లంతవుతుంది అని చెప్పని ప్రభాకర్ పేర్కొన్నారు . కేటీఆర్ మంత్రిత్వ శాఖకు సంబంధించినటువంటి పురపాలక శాఖ ఐటీ శాఖ ఉన్నతాధికారులపై అనేక అవినీతి అక్రమాల ఆరోపణలు వెలుగులోకి వస్తున్న ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ప్రభాకర్ ప్రశ్నించారు . రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచు ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ అధిష్టానానికి కప్పం కట్టడం కొరకు పర్యటిస్తున్నట్టుగా ఉన్నట్టుందని ప్రభాకర్ ఆరోపించారు.

# ఏపీలో ఒడిశా ఓట్లు..-మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ




శ్రీకాకుళం, ఫిబ్రవరి 6:: ఒడిశా రాష్ట్రానికి చెందిన వందలాది ఓట్లు పాతపట్నం నియోజక వర్గ ఓటర్ల జాబితాలో చేర్చి విడుదల చేశారని మాజీ ఎమ్మెల్యే, పాతపట్నం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి కలమట వెంకటరమణ అరపించారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కొత్తూరు మండలం బూత్ నెంబర్ 202లో ఓటర్ల జాబితాలో ఒడిశాకు చెందిన వ్యక్తుల పేర్లతో ఓట్లు నమోదు చేశారని ఆరోపించారు.

202 బూత్ లో 81 ఓట్లు తమ గ్రామానికి చెందినది కాదని, ఇతర రాష్ట్రంలో ఉన్న వారిని చేర్చారని చెప్పారు.

గతంలో జిల్లాకు స్పెషల్ ఎలక్టోరల్ స్పెషల్ ఆఫీసర్ గా వచ్చిన శ్యామలరావును కలసి ఫిర్యాదు చేశానన్నారు. ఆయన జిల్లా కలెక్టర్ తో సహ కింది స్థాయి అధికారులు అందరికీ దీనిపై విచారణ జరిపించాలని ఆదేశించినట్లు చెప్పారు. అయినప్పటికీ ఎలాంటి మార్పు లేకుండా పాత ఓటర్లను చేర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించ పోవడంతోనే న్యాయ స్థానాన్ని ఆశ్రయించాల్సి వస్తోందని కలమట వెంకటరమణ స్పష్టం చేశారు.

# ఎన్నికల సంబంధిత పని లేదా ప్రచార కార్యక్రమాలలో పిల్లలను ఉపయోగించడం పట్ల ఈ సీ ఐ ఎటువంటి సహనాన్ని చూపదు.

## –పార్టీలు, అభ్యర్థులు మరియు ఎన్నికల యంత్రాంగానికి ఆదేశాలు జారీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:క్షీణిస్తున్న ప్రచార ప్రసంగాల స్థాయిలను పరిష్కరించడానికి మరియు వైకల్యాలున్న వ్యక్తుల (పిడబ్ల్యుడి) పట్ల గౌరవప్రదమైన ప్రవర్తన కొనసాగించాలని పార్టీలు మరియు అభ్యర్థులకు గతంలో ఇచ్చిన ఆదేశాలకు కొనసాగింపుగా, ఎన్నికలకు సంబంధించిన ఏదైనా కార్యకలాపాల్లో పిల్లలను ఉపయోగించుకునే విషయంలో భారత ఎన్నికల సంఘం కఠినమైన ఆదేశాలను జారీ చేసింది. పార్టీలు మరియు అభ్యర్థుల ద్వారా ఎన్నికల ప్రక్రియలో ఏ విధమైన ప్రచార కార్యక్రమాలలో పోస్టర్లు/కరపత్రాలు పంపిణీ చేయడం లేదా నినాదాలు చేయడం, ప్రచార ర్యాలీలు, ఎన్నికల సమావేశాలు మొదలైన వాటితో సహా ఏ రూపంలోనైనా ఎన్నికల ప్రచారంలో పిల్లలను ఉపయోగించవద్దని రాజకీయ పార్టీలకు సూచిస్తూ పిల్లలను ఉపయోగించడం పట్ల కమిషన్ 'పూర్తి అసహనాన్ని' తెలియజేసింది.

ఎన్నికల సంబంధిత కార్యకలాపాల్లో పిల్లల భాగస్వామ్యంపై నిషేధం: ర్యాలీలు, నినాదాలు చేయడం, పోస్టర్లు లేదా కరపత్రాల పంపిణీ లేదా ఎన్నికల సంబంధిత కార్యకలాపాలతో సహా ఏ విధమైన ఎన్నికల ప్రచారంలో పిల్లలను నిమగ్నం చేయవద్దని రాజకీయ పార్టీలు స్పష్టంగా నిర్దేశించబడ్డాయి. రాజకీయ నాయకులు మరియు అభ్యర్థులు పిల్లలను తమ చేతుల్లో పట్టుకోవడం, వాహనంలో లేదా ర్యాలీలలో పిల్లలను తీసుకెళ్లడం వంటి వాటిలోనూ ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లలను ప్రచార కార్యక్రమాలకు ఉపయోగించకూడదు.

పద్యం, పాటలు, మాట్లాడే పదాలు, రాజకీయ పార్టీ/అభ్యర్థి యొక్క చిహ్నాల ప్రదర్శన, రాజకీయ పార్టీ సిద్ధాంతాలను ప్రదర్శించడం, రాజకీయ పార్టీ విజయాలను ప్రోత్సహించడం, ప్రత్యర్థి రాజకీయ పార్టీలు/అభ్యర్థులను విమర్శించడం, వంటి ఏ పద్ధతిలోనైనా రాజకీయ ప్రచారం కోసం పిల్లలను ఉపయోగించడంపై ఈ నిషేధం వర్తిస్తుంది. ఒక రాజకీయ నాయకుడికి సమీపంలో వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకుడితో కలిసి ఉండటం వారు రాజకీయ పార్టీ ఎన్నికల ప్రచార కార్యకలాపాల్లో పాల్గొనకుంటే మార్గదర్శకాల ఉల్లంఘనగా పరిగణించబడదు.

చట్టపరమైన సమ్మతి:అన్ని రాజకీయ పార్టీలు మరియు అభ్యర్థులు బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం, 1986 బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) సవరణ చట్టం, 2016 ద్వారా సవరించబడిన చట్టంకి ఖచ్చితంగా కట్టుబడి ఉండేలా చూసుకోవాలి. కమిషన్ ఆదేశాలు గౌరవనీయులైన బొంబాయిహైకోర్టు 2012 ఆగస్టు 4, 2014 నాటి పిల్ నెం. 127 (చేతన్ రాంలాల్ భూతదా వర్సెస్ మహారాష్ట్ర మరియు ఇతరులు)లో జారీ చేసిన ఉత్తర్వులు రాజకీయ పార్టీలు మైనర్ పిల్లలను ఎన్నికలకు సంబంధించిన ఏ ఎన్నికలలో పాల్గొననివ్వకుండా చూసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పిందని కూడా కమిషన్ హైలైట్ చేసింది. ఎన్నికలకు సంబంధించిన పని లేదా కార్యకలాపాల సమయంలో పిల్లలను ఏ విధంగానూ అనుమతించవద్దని ఎన్నికల అధికారులు మరియు యంత్రాంగాన్ని కమిషన్ నిర్ద్వంద్వంగా ఆదేశించింది. బాల కార్మికులకు సంబంధించిన అన్ని సంబంధిత చట్టాలకు అనుగుణంగా ఉండేలా జిల్లా ఎన్నికల అధికారులు మరియు రిటర్నింగ్ అధికారులు వ్యక్తిగత బాధ్యత వహించాలి. తమ పరిధిలోని ఎన్నికల యంత్రాంగం ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకోబడతాయి.

# ఈఏపీసెట్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 6:ఈఏపీ సెట్ షెడ్యూల్ మంగళవారంనాడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నెల 21న ఈఏపీ సెట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈనెల 26 నుండి ఏప్రిల్ 6 వరకు ఈఏపీ సెట్ ధరఖాస్తులు స్వీకరించనున్నారు. మే 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర ఇంజనీరింగ్ , అగ్రికల్చర్ ఫార్మసీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షలు నిర్వహించనున్నారు.

ఆన్‌లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని సెట్ కన్వీనర్ డీఎన్ కుమార్ చెప్పారు.జెఎన్‌టీయూ ఈ పరీక్షలను నిర్వహించనుంది. ఇవాళ నిర్వహించిన సమావేశంలో సెట్ కమిటీ ఈ షెడ్యూల్ ను ఆమోదించిందని డీఎన్ కుమార్ తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఇటీవలనే ఎంసెట్ పేరును టీఎస్‌ఏపీసెట్ మార్చిన విషయం తెలిసిందే.మే 6న ఈసెట్, మే 9 నుండి 13వ తేదీ వరకు ఎంసెట్, మే 23న ఎడ్ సెట్, జూన్ 3న లాసెట్, జూన్ 4,5 తేదీల్లో ఐసెట్ పరీక్షలు నిర్వహించనున్నట్టుగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రకటించిన విషయం తెలిసిందే.

# అంగన్ వాడి భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలి

**–ఓల్డ్ ఏజ్ హోమ్ పనులు పూర్తి చేయాలి.**
**–బాలసదనం భవన పనులు ప్రారంభించాలి.**
**–జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.**

సంగారెడ్డి, ఫిబ్రవరి 6(నేటి నిజం ప్రతినిధి) జిల్లాలో అంగన్వాడి పరిదిలో గల (సామ్,మామ్ ) లోప పోషణతో ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.

మంగళ వారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి,మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన ఆయా పనుల పురోగతి పై సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడి భవనాల నిర్మాణ పురోగతి, ఓల్డ్ ఏజ్ హోమ్ పురోగతి, బాలసదన భవనాలకు సంబంధించిన ఆయా వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి పరిధిలో లోప పోషణతో ఉన్న పిల్లలు సాధారణ స్థితికి వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అందుకు సిడిపిఓలు, సూపర్వైజర్లు ,అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

అంగన్వాడి భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, పంచాయతీరాజ్ శాఖ అధికారులకు సూచించారు. అదేవిధంగా అంగన్వాడి సెంటర్ల లో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు.

సంగారెడ్డి మహిళా ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఓల్డ్ ఏజ్ హోమ్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పనులు నాణ్యతగా చేయించాలని సూచించారు. ఓల్డ్ ఏజ్ హోమ్ కు సంబంధించి అవసరమైన ఫర్నిచర్, బెడ్స్ లాంటివి ఏర్పాటుకు అవసరమైన అంచనా ప్రతిపాదనలు అందజేయాలని సంబంధిత ఈ ఈ కి సూచించారు.

నారాయణఖేడ్ బాలసదనంకు సంబంధించిన ప్రతిపాదనలు అందజేయాలని, సంగారెడ్డి బాలసదన భవన నిర్మాణానికి వెంటనే టెండర్స్ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని డి డబ్ల్యు ఓ కు సూచించారు. ప్రీ స్కూల్ విద్యను టైం టేబుల్ మేరకు బోధించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిడబ్ల్యుఓ సంధ్యా రాణి, పంచాయతీరాజ్ శాఖ సంగారెడ్డి, ఆందోల్ ఈ ఈలు, సిడిపిఓలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలి

**–రాజీవ్ పార్క్ అభివృద్ధికి అంచనా ప్రతిపాదనలు తయారు చేయాలి.**
**–వంద శాతం పన్ను వసూళ్లు కావాలి.**
**–జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.**




సంగారెడ్డి, ఫిబ్రవరి 6: (నేటినిజం ప్రతినిధి):మున్సిపాలిటీ పరిధిలోగల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు.

మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి మున్సిపల్ అధికారులతో మున్సిపాలిటీలో చేపట్టిన పనుల పురోగతి, మున్సిపాలిటీ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధి లోగల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆయా ప్రభుత్వ భూములు ఆక్రమణలు కాకుండా, వాటి చుట్టూ రెండు వరుసలలో మొక్కలు పెట్టాలన్నారు.

పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థల వద్ద గల స్థలాలను గుర్తించి ప్లాంటేషన్ చేయాలని సూచించారు. పురపాలికలోని అన్ని ప్రధాన రహదారులకు ఇరువైపులా ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలని, 6 ఫీట్ల మొక్కలు నాటాలని సూచించారు.

స్థానిక రాజీవ్ పార్క్ అభివృద్ధికి అంచనా ప్రతిపాదనలు తయారు చేయాలని కమిషనర్ కు ఆదేశించారు. వంద శాతం పన్ను వసూళు కావాలని సూచించారు.

మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన ఆయా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా మంజూరైన ఆయా పనులు వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు - ఎమ్మెల్సీ కవిత



వరంగల్, ఫిబ్రవరి 6:బీసీ కుల గణన చేపట్టాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని శాసనశాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. హనుమకొండ లొ పూలే యునైటెడ్ ఫ్రంట్, భారత జాగృతి సంయుక్తంగా బీసీ హక్కుల సాధనకై మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపు కోసం పోరాడిందని, 2012 మే నెలలో హైదరాబాద్ అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహన్ని ఏర్పాటు చేయాలని కొట్లాడుంది భారత జాగృతి అని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మేనిఫెస్టోలో 42 శాతం ఉన్న బీసీలు ఉంటారని, ప్రభుత్వం వచ్చాక ఆరు నెలల లోపే బీసీ జనగణ చేపడతామని చెప్పినట్లు గుర్తు చేశారు .ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలైనా కాంగ్రెస్ బీసీ జన గణపై కాంక్రీట్ స్టెప్ కూడా తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణను చేపడితే 24వేల మంది బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ అందుతుందని చెప్పారు.

2024 25 సంవత్సరానికి త్వరలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో బీసీల అభివృద్ధికి రూ 20కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్ చట్టబద్రత కల్పించి ఎంబీసీ మంత్రి శాఖ ఏర్పాటు చేయాలని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని సూచించారు. యుపిఎస్సి ఎగ్జామ్స్ లో బహుజన వర్గాల ప్రజలు తీవ్ర అన్యాయానికి గురయ్యారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమ తరహలో బోనాలు ఎత్తుకొని అసెంబ్లీలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసేదాకా కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, పూలే యునైటెడ్ ఫ్రంట్ ఫోరం కన్వీనర్ గట్టు రామచంద్రరావు, జలవనుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి ప్రకాష్,భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయభాస్కర్ , నాయకులు రాజారాం యాదవ్, బక్క నాగరాజు యాదవ్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యుల సస్పెన్షన్.. పేపర్లు చింపి విజిల్స్ వేస్తూ టీడీపీ సభ్యుల ఆందోళన..

అమరావతి, ఫిబ్రవరి 6:రెండో రోజు ఏపీ అసెంబ్లీ ప్రారంభమైంది. వైసీపీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతున్న సందర్భంలో టీడీపీ సభ్యులు గొడవకు దిగారు. స్పీకర్ తమ్మినేని సీతారాం పైకి పేపర్లు చించి విసిరేశారు. దీంతో టీడీపీ సభ్యులను సభ నుంచి స్పీకర్ తమ్మినేని సీతారాం ఒక రోజు పాటు టీడీపీ సభ్యులను స్పీకర్ సస్పెండ్ చేశారు.

వాయిదా తీర్మానంపై చర్చించాలని టీడీపీ ఎమ్మెల్యేలు పట్టుబట్టారు.ధరల పెరుగుదలపై చర్చించాలని సభలో టీడీపీ డిమాండ్ చేసింది. పేపర్లు చింపి విజిల్స్ వేస్తూ టీడీపీ సభ్యుల ఆందోళన చేపట్టారు. స్పీకర్ పోడియంను టీడీపీ సభ్యులు చుట్టుముట్టారు. స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని వారు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. విజిల్స్ ఊదుతూ సభ కార్యక్రమాలకు అంతరాయం కలిగించారు. సభ నుంచి టీడీపీ సభ్యులు బయటకు వెళ్లకపోవడంతో మార్షల్స్ వచ్చి వారిని బయటకు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు.

# జనవరి 2024లో 99.73 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించిన బొగ్గు మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:బొగ్గు మంత్రిత్వ శాఖ జనవరి 2024 నెలలో మొత్తం బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన పెరుగుదలను సాధించింది, ఇది 99.73 మిలియన్ టన్నులకు (ఎంటి) చేరుకుంది. ఇది అంతకుముందు సంవత్సరంలో ఇదే నెలలో 90.42 ఎంటిని అధిగమించింది, ఇది 10.30 శాతం పెరుగుదలను సూచిస్తుంది. కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) ఉత్పత్తి జనవరి 2024 నెలలో 78.41 ఎంటికి పెరిగింది, ఇది 9.09 శాతం వృద్ధిని సూచిస్తుంది. జనవరి 2023 లో 71.88 ఎంటితో పోలిస్తే. సంచిత బొగ్గు ఉత్పత్తి (జనవరి 2024 వరకు) 2023-24 ఆర్థిక సంవత్సరంలో 784.11ఎంటి (తాత్కాలిక), 2023-24 ఇదే కాలంలో 698.99 ఎంటి తో పోలిస్తే చెప్పుకోదగ్గ 12.18 శాతం వృద్ధితోపెరుగుదలను చూసింది, .

2023 జనవరిలో నమోదైన 82.02 ఎంటితో పోలిస్తే, 6.52 శాతం వృద్ధి రేటుతో పోల్చితే, జనవరి 2024లో బొగ్గు పంపిణీ గణనీయంగా వృద్ధి చెంది 87.37 ఎంటికి చేరుకుంది. అదే సమయంలో, కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) డిస్పాచ్ అత్యుత్తమ పనితీరును ప్రదర్శించింది, జనవరి 2024లో 67.56 ఎంటికి చేరుకుంది, జనవరి 2023లో 64.45 ఎంటి తో పోలిస్తే ఇది 4.83 శాతం వృద్ధిని సూచిస్తుంది. సంచిత బొగ్గు పంపిణీ (జనవరి 2024 వరకు) 2023-24 ఆర్థిక సంవత్సరంలో 797.66 ఎంటి (తాత్కాలిక) వద్ద ఉంది, 2022-23లో సంబంధిత కాలంలో 719.78 ఎంటి తో పోలిస్తే, 10.82 శాతం వృద్ధి సాధించింది.

31.01.2024 నాటికి, బొగ్గు కంపెనీల వద్ద ఉన్న బొగ్గు నిల్వలు 70.37 ఎంటికి చేరుకున్నాయి. ఈ పెరుగుదల 47.85 శాతం వార్షిక వృద్ధి రేటును ప్రతిబింబిస్తుంది, ఇది బొగ్గు రంగం బలమైన పనితీరు, సామర్థ్యాన్ని నొక్కి చెబుతుంది. అదే సమయంలో, థర్మల్ పవర్ ప్లాంట్ల (టిపిపి) వద్ద బొగ్గు నిల్వలు, ప్రత్యేకంగా డిసిబిగా గుర్తించబడిన ప్రదేశంలో, అదే తేదీన 15.26 శాతం వార్షిక వృద్ధి రేటుతో 36.16 ఎంటికి గణనీయమైన పెరుగుదలను గుర్తించింది.పై గణాంకాలు బొగ్గు రంగం స్థితిస్థాపకత, దేశం ఇంధన డిమాండ్లను తీర్చడంలో నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి. బొగ్గు మంత్రిత్వ శాఖ రంగంలో స్థిరమైన వృద్ధి సామర్థ్యాన్ని పెంపొందించడంలో స్థిరంగా ఉంది.

# 2023లో, మహిళలకు 294 కమర్షియల్ పైలట్ లైసెన్స్‌లు జారీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:భారతదేశంలో మహిళా పైలట్ల నమోదులో గణనీయమైన పెరుగుదల నమోదవుతోంది. 2023 సంవత్సరంలో 1622 కమర్షియల్ పైలట్ లైసెన్సులు జారీ చేయగా.. అందులో 294 లైసెన్సులు మహిళలకు జారీచేబడ్డాయి. మొత్తం జారీ చేసిన కమర్షియల్ పైలట్ లైసెన్సుల్లో ఇవి 18 శాతం.

2022లో మహిళలకు 240 కమర్షియల్ పైలట్ లైసెన్సులు జారీచేయగా వాటితో పోలిస్తే 2023 మహిళలకు 294 కమర్షియల్ పైలట్ లైసెన్సులు జారీ చేశారు. మహిళలకు జారీ చేసిన కమర్షియల్ పైలట్ లైసెన్సుల సంఖ్య 22 శాతం పెరిగింది.

ప్రస్తుతం, వివిధ భారతీయ షెడ్యూల్డ్ మరియు నాన్- షెడ్యూల్డ్ ఆపరేటర్లతో పని చేస్తున్న మొత్తం వైమానిక సిబ్బందిలో మహిళా పైలట్ల సంఖ్య మొత్తం విమాన సిబ్బంది బలంలో సుమారుగా 14 శాతంగా ఉంది.

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ మరియు దాని అనుబంధ సంస్థలు దేశంలో మహిళలు మరియు పురుషులు ఇద్దరికీ పైలట్ల సంఖ్యను పెంచడానికి చర్యలు చేపట్టాయి. వీటిలో మొదటి దశలో బెలగావి, జల్గావ్, కలబురగి, ఖజురహో మరియు లిలాబరి అనే ఐదు విమానాశ్రయాలలో తొమ్మిది కొత్త ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (ఎఫ్ టీ ఓ) కోసం ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అవార్డు లెటర్‌లను జారీ చేయడం మరియు రెండవ దశలో భావ్‌నగర్, హుబ్బల్లి, కడప, కిషన్‌గఢ్ మరియు సేలం అనే ఐదు విమానాశ్రయాలలో మరో ఆరు ఎఫ్ టీఓలు ఉన్నాయి. .

అదనంగా, విమెన్ ఇన్ ఏవియేషన్ ఇంటర్నేషనల్ (డబ్ల్యుఏఐ) – ఇండియా చాప్టర్ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, పరిశ్రమ మరియు ప్రముఖ మహిళా విమానయాన నిపుణుల సహకారంతో దేశవ్యాప్తంగా అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ముఖ్యంగా తక్కువ ఆదాయ కుటుంబాలకు చెందిన పాఠశాల బాలికలపై ప్రత్యేక దృష్టి సారించింది.

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జనరల్ డాక్టర్ వి.కె. సింగ్ (రిటైర్డ్) ఈరోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

# గ్యాస్‌లోడ్ లారీ, బైక్ ఢీ.. ఇద్దరు యువకులు మృతి

అమరావతి, ఫిబ్రవరి 6:గ్యాస్ లోడ్ లారీ బైక్ ను ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు మృతిచెందిన విషాద ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖలో చోటుచేసుకుంది. విశాఖ మధురవాడ బొరవానిపాలెం జాతీయ రహదారిపై గ్యాస్ లోడ్ లారీ అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది.

దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు పెదవాల్తేరు వాసులు మణి, నిరంజన్‌గా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు.

# మేడ్చల్ ఓఆర్‌ఆర్‌పై రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 6:మేడ్చల్‌లోని ఓఆర్‌ఆర్ ఎగ్జిట్ 6 వద్ద అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతి వేగంగా వచ్చిన కారు ఎదురుగా వస్తున్న ఇన్నోవాను ఢీ కొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. మృతులలో ఒకరు వనస్థలిపురానికి చెందిన రెడ్డప్ప రెడ్డిగా గుర్తించినట్లు ఎస్ఐ నవీన్ రెడ్డి తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# యుఎన్ వాతావరణ మార్పు సదస్సు (కాప్28) 28వ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్‌లో 30 నవంబర్ 2023 నుండి 13 డిసెంబర్ 2023 వరకు జరిగిన యుఎన్ క్లైమేట్ చేంజ్ కాన్ఫరెన్స్ (కాప్28) 28వ సమావేశానికి భారతదేశం నుండి ఒక అంతర్-మంత్రిత్వ ప్రతినిధి బృందం హాజరయ్యింది. కాప్28లో చర్చించిన అంశాలలో మొదటి గ్లోబల్ స్టాక్‌టేక్, గ్లోబల్ గోల్ ఆన్ అడాప్టేషన్ (జిజిఏ), లాస్ అండ్ డ్యామేజ్ ఫండ్, జస్ట్ ట్రాన్సిషన్ పాత్‌వేస్‌పై కార్యాచరణ, పారిస్ ఒప్పందంలోని ఆర్టికల్ 6కి సంబంధించిన విషయాలు ఉన్నాయి.

మొదటి గ్లోబల్ స్టాక్‌టేక్ (జిఎస్టి) నిర్ణయం, పారిస్ ఒప్పందం, వారి విభిన్న జాతీయ పరిస్థితులు, మార్గాలు విధానాలను పరిగణనలోకి తీసుకుని, శక్తి వ్యవస్థల్లోని శిలాజ ఇంధనాల నుండి దూరంగా మారడానికి వివిధ పక్షాలను జాతీయంగా నిర్ణయించిన పద్ధతిలో సహకరించాలని పిలుపునిచ్చింది. కేవలం, క్రమబద్ధమైన మరియు సమానమైన పద్ధతిలో, నిరాఘాటంగా వచ్చే బొగ్గు శక్తి తగ్గింపు దిశగా ప్రయత్నాలను వేగవంతం చేయడం, నికర శూన్య ఉద్గార శక్తి వ్యవస్థల వైపు ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలను వేగవంతం చేయడం, శతాబ్దానికి ముందు లేదా దాదాపు మధ్యలో సున్నా మరియు తక్కువ-కార్బన్ ఇంధనాలను ఉపయోగించడం మరియు పునరుత్పాదక శక్తిని మూడు రెట్లు పెంచడం ప్రపంచవ్యాప్తంగా సామర్థ్యం మరియు 2030 నాటికి ప్రపంచ సగటు వార్షిక ఇంధన సామర్థ్య మెరుగుదల రేటును రెట్టింపు చేయడం. ఈక్విటీ, వివిధ జాతీయాల వెలుగులో ఉమ్మడి కానీ విభిన్నమైన బాధ్యతలు మరియు సంబంధిత సామర్థ్యాల సూత్రాన్ని ప్రతిబింబిస్తూ, అందుబాటులో ఉన్న అత్యుత్తమ శాస్త్రం ఆధారంగా చర్యను వేగవంతం చేయడానికి నిర్ణయం కట్టుబడి ఉంది. ఈ నిర్ణయం 2025 నాటికి ప్రపంచ ఉద్గారాలను గరిష్ట స్థాయికి తీసుకురావాల్సిన అవసరాన్ని గుర్తిస్తుంది. స్థిరమైన అభివృద్ధి, పేదరిక నిర్మూలన అవసరాలు, ఈక్విటీ, వివిధ జాతీయ పరిస్థితులకు అనుగుణంగా గరిష్ట స్థాయికి సంబంధించిన సమయ ఫ్రేమ్‌లు రూపొందించబడవచ్చు. గ్లోబల్ కార్బన్ బడ్జెట్ ఇప్పుడు చిన్నదిగా, వేగంగా క్షీణిస్తున్నదని, చారిత్రక సంచిత నికర కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు ఇప్పటికే మొత్తం కార్బన్ బడ్జెట్‌లో నాలుగు వంతుల వాటాను కలిగి ఉన్నాయని నిర్ణయం స్పష్టం చేసింది. ఏ ఏకపక్షమైన చర్య అయినా ఏకపక్ష లేదా అన్యాయమైన వివక్షకు లేదా అంతర్జాతీయ వాణిజ్యంపై మరుగున పడిన పరిమితిని ఏర్పరచకూడదని కూడా మొదటి జిఎస్టి నిర్ణయించింది. అభివృద్ధి చెందిన దేశాలు తమ వాతావరణ చర్యల కోసం అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక వనరులను అందించాలని కోరారు. 2025 నాటికి సంవత్సరానికి 100 బిలియన్ల అమెరికన్ డాలర్ల నిబద్ధతను నెరవేర్చాలని కూడా వారిని కోరారు.

గ్లోబల్ గోల్ ఫర్ అడాప్టేషన్‌ను అభివృద్ధి చేయాలనే ప్యారిస్ ఒప్పందం ప్రకారం, కాప్28 'ఎమిరేట్స్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ గ్లోబల్ క్లైమేట్ రెసిలెన్స్'ను ఖరారు చేసింది, ఇది త్రాగునీటి సరఫరా, వాతావరణాన్ని తట్టుకోగల ఆహారం మరియు ఆరోగ్య సేవల రంగాలలో ప్రపంచ లక్ష్యాలను అందించింది. స్థిరనివాసం, సంస్కృతి. లక్ష్యాలలో దుర్బలత్వ అంచనా, బహుళ ప్రమాద ముందస్తు హెచ్చరిక వ్యవస్థల ఏర్పాటు కూడా ఉన్నాయి.

కాప్27 వద్ద వాగ్దానం చేసిన నష్ట నివారణ కు ప్రతిస్పందించడానికి ఫండ్‌తో సహా కొత్త నిధుల ఏర్పాట్ల కార్యాచరణపై నిర్ణయం ఆమోదించబడింది. కొత్త ఫండ్‌ను నాలుగు సంవత్సరాల ప్రారంభ కాలానికి ప్రపంచ బ్యాంక్ పర్యవేక్షిస్తుంది. 19 దేశాలు మొత్తం 792 మిలియన్ డాలర్ల నిధులు వెచ్చించడానికి, నష్టానికి సంబంధించిన నిధుల ఏర్పాట్లకు కట్టుబడి ఉన్నాయి.

కాప్28 జస్ట్ ట్రాన్సిషన్ వర్క్ ప్రోగ్రామ్‌ను అందించింది. ఈ కార్యక్రమం పారిస్ ఒప్పందంలోని అన్ని స్తంభాలలో ప్రతిష్టాత్మకమైన, సమానమైన అమలును అందిస్తుంది. ఇది శక్తి, సామాజిక ఆర్థిక, శ్రామిక శక్తి, ఇతర పరిమాణాలను అనుసరించే మార్గాలను కలిగి ఉంటుంది.

శాంటియాగో నెట్‌వర్క్ ఫర్ లాస్ అండ్ డ్యామేజ్‌లో, యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఫర్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్, యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఫర్ ప్రాజెక్ట్ సర్వీసెస్ ఐదేళ్ల ప్రారంభ కాలానికి శాంటియాగో నెట్‌వర్క్ సెక్రటేరియట్‌ను హోస్ట్ చేయడానికి ఎంపిక చేయబడ్డాయి.

ఆర్టికల్ 6 నిర్ణయం ప్రకారం, మార్కెట్-యేతర విధానాల కోసం యుఎన్‌ఎఫ్సిసిసి వెబ్ ఆధారిత ప్లాట్‌ఫారమ్ అభివృద్ధి గురించి చర్చించారు. యుఎన్‌ఎఫ్సిసిసి వెబ్ ఆధారిత ప్లాట్‌ఫారమ్ పూర్తిగా పనిచేసిన తర్వాత పార్టీలు వారి మార్కెట్-యేతర విధానాల గుర్తింపు, అభివృద్ధి మరియు అమలును చేపడతాయి.కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి శ్రీ అశ్వినీ కుమార్ చౌబే ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

# బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



ఆదిలాబాద్, ఫిబ్రవరి 6:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యాలను ఖండిస్తూ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కడెం లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ, బి.ఆర్.ఎస్ నాయకులు ఓటమి ని తట్టుకోలేక ఇలాంటి అసభ్యకరమైన మాటలకి పాలపడుతున్నారని, రేవంత్ రెడ్డి పై చేసిన వాఖ్యలకి బాల్క సుమన్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడెం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వాజీద్ ఖాన్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మ ఎస్.సి సెల్ జిల్లా అధ్యక్షులు తరి శంకర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు షేక్ రఫిక్ బబ్లు కట్ల సాగర్ జడ ఇందూర్ యమ్.ఏ రహీమ్ పడిగెల రాజు రెంకల రాజన్న కుమార్ బ్రహ్మాచారి

# రోడ్డు ప్రమాదంలో హోంగార్డ్ మృతి

అమరావతి, ఫిబ్రవరి 6: శ్రీ సత్య సాయి జిల్లా చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే హోంగార్డు నాగప్ప ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే కనగానపల్లి మండలం తూముచెర్ల గ్రామంలో మంగళవారం జరిగే జాతర బందోబస్తులో భాగంగా సోమవారం రాత్రి తూముచెర్లలో విధులు నిర్వహించాడు.

మంగళవారం తెల్లవారుజామున విధులు ముగించుకొని నాగప్ప స్వగ్రామమైన మేడాపురంకు వెళ్తుండగా ఏలుకుంట్ల క్రాస్ వద్ద ఆర్టీసీ బస్సు ఎద్దుల బండిని క్రాస్ చేస్తూ ద్విచక్ర వాహనంలో వెళ్తున్న నాగప్పను ఢీకొనడంతో హోంగార్డ్ నాగప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం నాగప్ప మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సికేపల్లి పోలీసులు తెలిపారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో యండమూరితో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్




హైదరాబాద్ ఫిబ్రవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: చిన్న పిల్లలలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ యొక్క కీలకమైన సమస్య గురించి అవగాహనను ప్రోత్సహించడానికి వారికి అర్థమై విధంగా, స్టార్ మా హైదరాబాద్‌లోని తిరుమలగిరిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో స్టార్ మా పాపులర్ సీరియల్, కృష్ణ ముకుంద మురారి నుండి ప్రముఖ లీడ్ ఆర్టిస్టులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో కలిసి పిల్లలకు జ్ఞానాన్ని అందించడానికి మరియు ఈ సున్నితమైన విషయం గురించి అవగాహన పెంచడానికి ఈ కార్యకమని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నవలా మరియు కథా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ ముఖ్య అతిథిగా హాజరై పిల్లకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వంటి అంశాల పట్ల వారికి అర్థమైవిధంగా వివరించారు., వారు కౌమారదశ మరియు యుక్తవయస్సులో నావిగేట్ చేస్తున్నప్పుడు వారి మానసిక అభివృద్ధిపై దాని తీవ్ర ప్రభావాన్ని హైలైట్ చేశారు. కృష్ణ ముకుంద మురారి నుండి వచ్చిన నటీనటులు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో వివరంగా తెలిపారు, వివిధ రకాల టచ్‌లను గుర్తించడం మరియు ప్రతిస్పందించడం యొక్క ప్రాముఖ్యత గురించి బహిరంగ సంభాషణను ప్రోత్సహించారు. మంచి స్పర్శ మరియు చెడు స్పర్శల మధ్య తేడాను గుర్తించడానికి, వారి భద్రత మరియు శ్రేయస్సును నిర్ధారించడానికి యువ మనస్సులకు జ్ఞానం మరియు నైపుణ్యాలను అందించడం గురించి తెలిపారు. ఈ కార్యక్రమానికి నిపుణుల దృక్పథాన్ని జోడించి, విశిష్ట మనస్తత్వవేత్త శ్రీమతి నళిని గోటేటి పిల్లలకు జ్ఞానోదయం కలిగించారు. శ్రీమతి గోటేటి ఒక నిపుణుల సెషన్ ద్వారా విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు, మంచి మరియు చెడు టచ్‌ల యొక్క సూక్ష్మ నైపుణ్యాలను ఎలా గుర్తించాలి మరియు అర్థం చేసుకోవాలి అనే దానిపై వివరణ అందించారు, చివరికి వారికి తమను తాము రక్షించుకోవడానికి సాధనాలను అందించారు. సామాజిక బాధ్యత పట్ల స్టార్ మా యొక్క నిబద్ధత ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలోను మరియు తల్లిదండ్రులలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా ఎంతో ఉపయోగపడుతుంది అని తెలిపారు. యండమూరి వీరేంద్రనాథ్ మరియు శ్రీమతి నళిని గోటేటి వంటి పాఠశాలలు మరియు గౌరవప్రదమైన వ్యక్తులతో సహకరించడం ద్వారా, స్టార్ మా కీలకమైన సామాజిక సమస్యలపై అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషించింది.

## ఫిబ్రవరి 8 నుంచి పురందరదాసుల ఆరాధనా మహోత్సవాలు

తిరుమల ఫిబ్రవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కర్ణాటక సంగీత పితామహులు పురందరదాసుల ఆరాధనా మహోత్సవాలు ఫిబ్రవరి 8 నుంచి 10వ తేదీ వరకు తిరుమల ఆస్థాన మండపంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు టీటీడీ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈనెల 7న తిరుమలలోని కల్యాణవేదికలో రాత్రి 7 గంటలకు యువ కళాకారులతో 'శ్రీ వేంకటేశ్వర నవరత్న మాలిక' గోష్ఠిగానం నిర్వహించనున్నమని తెలిపారు. పురందరదాసు 4.75 లక్షలకు పైగా సంకీర్తనలు రచించారని, వీటిలో ప్రధానంగా తొమ్మిది సంకీర్తనలను దాదాపు 300 మంది సుప్రసిద్ధ కళాకారులు గోష్ఠిగానం చేస్తారని వెల్లడించారు.

## 60 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి

హైదరాబాద్ ఫిబ్రవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మరో 60 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. గతంలో 503 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. కొత్తగా పోస్టులను మంజూరు చేయడంతో వీలైనంత త్వరగా నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీని ఆదేశించింది. అయితే ఈ పోస్టులకు సప్లిమెంటరీ నోటిఫికేషన్ ఇవ్వాలా..? లేదా.. పాత నోటిఫికేషన్ రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ జారీ చేసే దిశలో టీఎస్‌పీఎస్సీ చర్యలు తీసుకునే అవకాశం ఉంది. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గానూ గతేడాది జూన్ 11వ తేదీన టీఎస్‌పీఎస్సీ ప్రిలిమ్స్ నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే కోర్టు ఈ పరీక్షను రద్దు చేసింది. ఈ పరీక్ష కోసం 3,80,081 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 2,32,457 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

# ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ(డోనార్) ఆధ్వర్యంలో నార్త్ - ఈస్ట్ (ఈశాన్య) సమ్మేళనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:2024 ఫిబ్రవరి 4న న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ లో ఈశాన్య ప్రాంత సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి, కేంద్ర భూవిజ్ఞాన శాఖ మంత్రి శ్రీ కిరణ్ రిజిజు, కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి , సహకార శాఖ సహాయ మంత్రి శ్రీ బి.ఎల్.వర్మ, కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయ మంత్రి కుమారి ప్రతిమా భౌమిక్, కేంద్ర విదేశీ వ్యవహారాలు , విద్య శాఖల సహాయ మంత్రి శ్రీ శ్రీ రాజ్ కుమార్ రంజన్ సింగ్ పాల్గొన్నారు. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఈశాన్య రాష్ట్రాల్లోని వివిధ కేడర్లకు చెందిన అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఢిల్లీలోని వివిధ సంస్థల్లో చదువుతున్న ఈశాన్య రాష్ట్రాలకు చెందిన విద్యార్థులతో సహా దాదాపు 1000 మంది హాజరయ్యారు. మహిళా సాధికారతకు కృషి చేసినందుకు పద్మశ్రీ అవార్డు పొందిన శ్రీమతి సంగ్థమి బువాల్చువాక్ హాజరు కావడం ఈ సందర్భానికి ఒక ముఖ్యమైన కోణాన్ని జోడించింది.

బాబా సాహెబ్ అంబేద్కర్ కు మంత్రులు నివాళులర్పించడంతో సభా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ద్వారకలో నార్త్ ఈస్టర్న్ కల్చరల్ అండ్ సోషల్ ఇన్ స్టిట్యూట్ కు వర్చువల్ గా శంకుస్థాపన చేసిన మంత్రులు ఢిల్లీలోని జె ఎన్ యు లో బరాక్ హాస్టల్ ను ప్రారంభించారు. రూ.116.38 కోట్లతో ద్వారకలో నిర్మించే నార్త్ ఈస్టర్న్ కల్చరల్ అండ్ సోషల్ ఇన్ స్టిట్యూట్ లో ఆడిటోరియం, ఈశాన్య ప్రాంతానికి సంబంధించిన మెటీరియల్ పై దృష్టి సారించే లైబ్రరీ కమ్ రీడింగ్ రూమ్, ఈ ప్రాంతాన్ని ప్రదర్శించే ఆర్ట్ గ్యాలరీ, ఎగ్జిబిషన్ హాల్, రీసెర్చ్ సెంటర్, సేల్ అవుట్ లెట్స్, గెస్ట్ హౌస్ వంటి వివిధ సౌకర్యాలు ఉంటాయి. ఈ కేంద్రంలో స్టేట్ హ్యాండ్లూమ్ ప్రదర్శన, ఫుడ్ కోర్టు, ఎగ్జిబిషన్ నిర్వహణకు స్థలం వంటి సౌకర్యాలు కూడా ఉంటాయి. న్యూఢిల్లీలోని జె ఎన్ యులో ఈశాన్య రాష్ట్రాల విద్యార్థుల కోసం రూ.28.675 కోట్ల అంచనా వ్యయంతో, బాలురు, బాలికలకు 214 గదులతో పాటు ఆధునిక సౌకర్యాలతో కూడిన బరాక్ హాస్టల్ నిర్మాణంతో ఎక్కువ మంది ఈశాన్య ప్రాంత విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు పెరుగుతాయని భావిస్తున్నారు.

ఈ సమ్మేళనాన్ని ఉద్దేశించి కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ, ఈశాన్య ప్రాంతం లో పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతున్న అవకాశాలను, అపరిమితమైన సామర్థ్యాన్ని, ఈ ప్రాంత గొప్ప సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించడానికి ఈ సమ్మేళనం ఒక అద్భుతమైన అవకాశం అని అన్నారు. ఈ పదేళ్లలో భారత ప్రభుత్వం ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి రూ.5 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, ఈ ప్రాంతంలోని అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ప్రజల ఆరోగ్య అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించి అత్యాధునిక కేన్సర్ ఆసుపత్రులను ఏర్పాటు చేశారు. దీని వల్ల వారు చికిత్స కోసం దూర ప్రయాణాల ఇబ్బందిని తప్పించుకుని అత్యున్నత సౌకర్యాలను పొందవచ్చు. ఈశాన్య రాష్ట్రాల్లో విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి కల్పనలో గణనీయమైన పెట్టుబడులతో సహా గత దశాబ్దంలో సాధించిన విజయాలను ఆయన వివరించారు. ఇందులో విద్యా సంస్థల నుండి ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, క్రీడా మౌలిక సదుపాయాలు, కలదాన్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ ట్రాన్స్ పోర్ట్ ప్రాజెక్ట్, త్రైపాక్షిక హైవే ప్రాజెక్ట్ వంటి అంతర్జాతీయ కనెక్టివిటీ ప్రాజెక్టుల వరకు కీలక ప్రాజెక్టులు ఉన్నాయి, ఇవి ప్రాంతీయ సహకారానికి ప్రతీక.

ఈశాన్య సమ్మేళన్ లో కేంద్ర సహాయ మంత్రి శ్రీ బి.ఎల్.వర్మ ప్రసంగిస్తూ, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశ అభివృద్ధిలో ఈశాన్య రాష్ట్రాల కీలక పాత్రను గుర్తించడమే కాకుండా వాటి ప్రాముఖ్యతను నొక్కి చెప్పారని, సమగ్ర జాతీయ అభివృద్ధికి వేదికను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ప్రాంతం ఉద్ధరణకు, మొత్తం దేశానికి సమ్మిళిత వృద్ధిని పెంపొందించడానికి ఇది అంకితమైన నిబద్ధతను సూచిస్తుందని, ముఖ్యంగా అష్ట లక్ష్మి ప్రాంతీయ అభివృద్ధి కోసం సమర్థవంతమైన పాలన , చొరవలను చాటుతోందని అన్నారు.

కేంద్ర భూవిజ్ఞాన శాఖ మంత్రి శ్రీ కిరణ్ రిజిజు తన ప్రసంగంలో, ఎన్ఇ విద్యార్థుల కోసం జె ఎన్ యు లో బరాక్ హాస్టల్ ప్రారంభించడం న్యూఢిల్లీలోని ద్వారకాలో నార్త్ ఈస్టర్న్ కల్చర్ అండ్ సోషల్ ఇన్స్టిట్యూట్ కు శంకుస్థాపన సందర్భంగా ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ముందు చూపు నాయకత్వంలో ప్రభుత్వం 'ఏక్ భారత్- శ్రేష్ఠ భారత్ ' విజన్ తో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. క్షేత్రస్థాయిలో పథకాల పురోగతిని పర్యవేక్షించడానికి మంత్రిమండలి ప్రతి నెల ఈ ప్రాంతంలో పర్యటిస్తుంది. శాంతికి, ఈశాన్య అభివృద్ధికి మధ్య ఉన్న కీలక సంబంధాన్ని నొక్కిచెప్పిన ఆయన ఇందులో యువత కీలక పాత్ర అవసరాన్ని వివరించారు. ప్రజల నేతృత్వంలోని అభివృద్ధి ద్వారా మాత్రమే ఈ ప్రాంతంలో నిజమైన పురోగతి సాధ్యమని స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో సుస్థిర శాంతి కీలక అవసరాన్ని నొక్కి చెప్పారు.

ఈశాన్య ప్రాంతాలకు రోడ్ మ్యాప్ ,అభివృద్ధికి సంబంధించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతను ప్రదర్శించే ప్రత్యేక వీడియోలను సమ్మేళన్ లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గత దశాబ్దంలో ఈశాన్య ప్రాంతంలో సాధించిన ఈ క్రింది విజయాలను ప్రముఖంగా తెలిపే వీడియోలను కూడా ప్రదర్శించారు.

విద్యకు రూ.21,151 కోట్ల పెట్టుబడి, 843 పాఠశాలల ఏర్పాటు, 25,64,628 మంది ఉపాధ్యాయులకు నైపుణ్యం పెంపు, ప్రాథమిక విద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి కీలక విజయాలుగా పేర్కొన్నారు.

ఎయిమ్స్ అస్సాం, ఐఐఎంసీ మిజోరం, మణిపూర్ లోని భారతదేశపు మొట్టమొదటి జాతీయ క్రీడా విశ్వవిద్యాలయం వంటి సంస్థల ద్వారా ఉన్నత విద్య లో పురోగతిని ప్రదర్శించారు.

రూ.31,794 కోట్లు ఖర్చు చేయడం, తొలి ఎయిమ్స్ ప్రారంభోత్సవం, 19 స్టేట్ కేన్సర్ ఇన్ స్టిట్యూట్ లకు ఆమోదం, 387 ఆరోగ్య కేంద్రాల్లో ఆయుష్ సౌకర్యాల అనుసంధానం వంటివి ఆరోగ్య సంరక్షణ విజయాలలో ఉన్నాయి.

సిక్కింలో సేంద్రియ వ్యవసాయం కోసం 1.55 లక్షల హెక్టార్లను ఉపయోగించడం, పీఎంకేఎస్ వై కింద రూ.1,432 కోట్ల ఆమోదం, వాన్ ధన్ వికాస్ యోజనను ప్రారంభించడం వంటివి వ్యవసాయ మైలురాళ్లలో ఉన్నాయి.

యూత్/స్పోర్ట్స్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ సాధించిన విజయాల్లో నేషనల్ స్పోర్ట్స్ యూనివర్శిటీ, 203 స్పోర్ట్స్ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు, 207 మంది క్రీడాకారుల గుర్తింపు ఉన్నాయి.

కొత్త ఉపాధి కల్పన ప్రయత్నాల ఫలితంగా 3,49,291 ఉద్యోగాలు లభించాయి. రూ .100 కోట్లతో ఈశాన్య వెంచర్ ఫండ్ ప్రారంభించబడింది.

విద్యుత్, ఇంధనం, పెట్రోలియం సహజ వాయువు రంగాల విజయాలలో విద్యుత్ మౌలిక సదుపాయాల కోసం రూ.37,092 కోట్లు మంజూరు, 77.41 లక్షల గృహాలకు విద్యుదీకరణ, ఈశాన్య గ్యాస్ గ్రిడ్ ప్రాజెక్టు ఉన్నాయి.

సుపరిపాలన పురోగతిలో ప్రధాన మంత్రి పర్యటనలు, "నివబవబిబీ.ఎటనీనివతీ.ఐనీల.తిని" పోర్టల్ ప్రారంభం, 'ఫీల్డ్ టెక్నికల్ సపోర్ట్ యూనిట్ల' మోహరింపు ఉన్నాయి.

స్వదేశీ దర్శన్, ప్రసాద్ పథకాలకు రూ.1502.48 కోట్లు మంజూరు చేయడం, 'డెస్టినేషన్ నార్త్ ఈస్ట్ 2020' ప్రారంభించడం వంటివి పర్యాటక కార్యక్రమాల్లో ఉన్నాయి.

యాక్ట్ ఈస్ట్ ప్రాజెక్టులు కలదాన్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ ట్రాన్స్ పోర్ట్ ప్రాజెక్ట్ , త్రైపాక్షిక హైవే ప్రాజెక్ట్ వంటి అంతర్జాతీయ కనెక్టివిటీపై దృష్టి పెట్టాయి. ఇవి వాణిజ్యం , పర్యాటకాన్ని పెంచుతాయి.

2023 లో ప్రారంభించిన అగర్తలా-అఖౌరా రైల్వే లింక్ , భారతదేశం-బంగ్లాదేశ్ ఫ్రెండ్షిప్ పైప్లైన్ మరింత ప్రాంతీయ సహకారాన్ని సూచిస్తాయి.

2023 లో ప్రారంభించిన అగర్తలా-అఖౌరా రైల్వే లింక్ మరియు భారతదేశం-బంగ్లాదేశ్ ఫ్రెండ్షిప్ పైప్లైన్ మరింత ప్రాంతీయ సహకారాన్ని సూచిస్తాయి.

హస్తకళలు, చేనేత, వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులు, స్టార్టప్ లను ప్రదర్శించే ఎగ్జిబిషన్ ను మంత్రులు సందర్శించి అక్కడి కళాకారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో ముచ్చటించారు.

చివరిలో విభిన్న సంప్రదాయ నృత్యాలతో సాగిన సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. ఈశాన్య రాష్ట్రాల అనమాన సామర్థ్యాన్ని వెలికితీసేందుకు భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఈ కార్యక్రమాలు సమష్టిగా ప్రతిబింబించాయి. పేర్కొన్న విజయాలు కేవలం మైలురాళ్లు మాత్రమే కాదు, ఈ ప్రాంతానికి ఉజ్వలమైన, మరింత సుసంపన్నమైన భవిష్యత్తు దిశగా ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం.

# కృష్ణా నదీజలాలపై తెలంగాణ హక్కులను కోసం ఎంతవరకైనా పోరాడుతాం

## ఈనెల 13న నల్గొండలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

## -బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు



హైదరాబాద్ ఫిబ్రవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); భారత రాష్ట్ర సమితికి పోరాటం కొత్త కాదని ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. కృష్ణా జలాల పరిరక్షణకు బీఆర్ఎస్ అధినేత నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం, నల్గొండ జిల్లాల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. కృష్ణా జలాల అంశంపై పోరాటంపై నేతలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా పరిధిలోని ప్రాజెక్టులన్నీ కేఆర్ఎంబీకి అప్పగించగా.. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు సంకల్పించి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ తెలంగాణ విషయంలో కాంగ్రెస్ చిత్తశుద్ధిని తీసుకుపోయేలా ఉద్యమ కార్యాచరణను సిద్ధం చేశారు. ఈ ఇందులో భాగంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడునేందుకు ఈనెల 13న నల్గొండలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. కృష్ణా నదీజలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఎంతవరకైనా పోరాడుతామని స్పష్టం చేశారు. నాడు ఉద్యమం నడిపించి తెలంగాణను సాధించి తెలంగాణ హక్కులను కాపాడుకున్న స్ఫూర్తితోనే నేడు మరో ప్రజా ఉద్యమాన్ని నిర్మించి హక్కులు భంగం వాటిల్లకుండా చూసుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలదన్నారు. తెలంగాణ ఉద్యమకారులదేనని కేసీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత వైఖరి కృష్ణా బేసిన్‌లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులపై గొడ్డలి పెట్టులా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేఆర్ఎంబీకి సాగర్ శ్రీశైలం సహా కృష్ణా నదిమీద ప్రాజెక్టులను అప్పజెప్పి కేంద్రం చేతికి మన జుట్టు అందించి ందని.. కాంగ్రెస్ ప్రభుత్వ తెలంగాణ వ్యవసాయ రైతాంగ వ్యతిరేఖ నిర్ణయా లను తీవ్రంగా ఖండిస్తూనా న్నమన్నారు. ప్రజాక్షేత్రంలో రాష్ట్ర ప్రభు త్వ ప్రమాదకర ధోరణిని ఎండగడు తామని బీఆర్ఎస్ అధినేత ప్రకటించారు.

# జిల్లాపోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా సాయుధబలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్

## - ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిల్లాఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 6 (నేటినిజం ప్రతినిధి) :హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్ నందు 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా అర్మడ్ సిబ్బంది నుండి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ రవి ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్,ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లలో సిబ్బంది అంతా ఉత్సాహంగా పాల్గొన్నారని ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు ఎస్పీకి వివరించారు. అనంతరం ఎస్పీ మట్లాడుతూ... పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని,భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా




లభిస్తుందని అన్నారు. అద్భుతంగా చేసిన పరేడ్ ను చూస్తే తమ శిక్షణ రోజులు గుర్తొస్తున్నాయని తెలిపారు. అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలసుకున్నారు. వెంటనే అట్టి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరిం చారు. ఈ డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటు చేసిన అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, ఎస్బీ సిఐ నాగరాజు, అడ్మిన్ ఆర్ఐ రవి, హోంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## -ముఖ్యమంత్రికి లోక్ సత్తాపార్టీ బహిరంగ లేఖ




హైదరాబాద్ ఫిబ్రవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యంగా 23 అంశాల్లో ఈ 2024-25 బడ్జెట్లో తగు విధంగా నిధులు కేటాయించాలని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇచ్చిన హామీలను నేరవేర్చే క్రమంలో దీర్ఘ కాలిక ప్రజా ప్రయోజనాలను విస్మరించరాదని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు విజ్ఞప్తి చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 గాను బడ్జెట్ ప్రవేశ పెట్ట నున్నందున రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే వివిధ కార్యక్రమాలపై 23 అంశాలలో శాశ్వత పరిష్కారం కోరుతూ ఈ - మెయిల్ ద్వారా వినతి పంపినట్లు ఆయన తెలిపారు. అనంతరం హైద్రాబాద్ లోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి, ప్రతీ పది వేల జనాభాకు ఒక డాక్టర్ చొప్పున ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థను అమలు చేయాలి, పోలీసు వ్యవస్థను ఆదునీకరించాలి, రాష్ట్రంలో కనీసం 200 - 250 అన్ని సౌకర్యాలతో చిన్న పట్టణాలను నిర్మించాలి, స్థానిక ప్రభుత్వాలకు 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా సంక్రమించిన అధికారాలను, విధులను, నిధులను, సిబ్బందిని వెంటనే దాఖలు పరచాలి, ఈ బడ్జెట్ లోనే స్థానిక ప్రభుత్వాలకు న్యాయమైన వాటా నిధులను కేటాయించాలి, వ్యవసాయ మార్కెట్లను రైతులకే అప్పగించాలి, ప్రతిఏటా ఉద్యోగ నియామకాల కేలెండరును విడుదల చేయాలి, ప్రభుత్వకారాలయాల్లో అవినీతి అక్రమాలకు తావులేకుండా పౌర సేవలు మెరుగుపడేలా సిటిజన్ ఛార్టర్లకు చట్టబద్దత కల్పించాలి, భూనిర్వాసితుల సంక్షేమానికి వెయ్యి కోట్ల నిధులతో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి, భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ డివిజనల్ స్థాయిలో సివిల్ కోర్టు అధికారాలతో రెవెన్యూ కోర్టులను, ఏర్పాటు చేయాలి, కుల వృత్తులను కుటీర పరిశ్రమగా గుర్తించి రాయితితో కూడిన రుణాలు అందజేసి ప్రోత్సహించాలి, ప్రతీ నియోజకవర్గం మహిళా పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేసి 100 రోజుల్లో కుటుంబ వివాదాలు పరిష్కరించాలి అని ఈమెయిల్ ద్వారా పంపించిన లేఖలో కోరారు, ఉప ముఖ్యమంత్రి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర మంత్రులకు, అధికారులకు పంపించినట్లు ఆయన తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపేట రవీందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస వర్మ, కార్యదర్శులు సరోజాదేవి , రంగా చారి, నాగభూషణం, కృష్ణమూర్తి, వంశీ ప్రసాద్ , చిన్న కేశవ ప్రబుదాసు ,జీవన లత, భవాని తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆస్తి గొడవలతో మాకేం సంబంధం : చంద్రబాబు సూటిప్రశ్న

తిరుపతి, ఫిబ్రవరి 6: ఒకరికోసం ఒకరు అన్నట్టు పాదయాత్రలు చేసుకున్న జగన్, షర్మిల మధ్య ఆస్తి తగాదాలు వస్తే అందుకు తామెలా కారణం అవుతామని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ప్రశ్నించారు. ఈరోజు సాయంత్రం చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో నిర్వహించిన రా కదలి రా సభలో పాల్గొన్న ఆయన అన్న జగన్ పై షర్మిల విరుచుకుపడడం వెనుక తాను ఉన్నాననే విమర్శలపై ఘాటుగా జవాబు ఇచ్చారు.

చంద్రబాబు మాట్లాడుతూ నేరాలు చేసి జైలుకు వెళ్లిన జగన్ తరపున పాదయాత్ర చేయాలని షర్మిలకు తాము చెప్పలేదన్నారు. ఆరోజు పోటా పోటీగా పాదయాత్రలు చేసుకున్న వారిమధ్య ఆస్తి పంపకాలకు సంబంధించి తగాదాలు రేగాయన్నారు. అందుకే రోడ్డెక్కి షర్మిల అన్న జగన్ పై విమర్శలు చేస్తున్నారన్నారు.. ఆ విషయంలో షర్మిల తిరుగుబాటుకు తనకు సంబంధం ఉన్నట్టు వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు, జగన్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకప్పుడు అదే అన్నా చెల్లెళ్ళు ఢిల్లీకి తిరిగి అక్కడి పెద్దల కాళ్ళు పట్టుకుని బెయిల్ తెచ్చుకోలేదా అని ప్రశ్నించారు. బెయిల్ కోసం కావాలంటే చనిపోయిన తన తండ్రి వైఎస్సార్ పేరు ను కేసులో పెట్టుకోమని జగన్ అన్నారని చంద్రబాబు విమర్శించారు.

ఇప్పుడు ఆస్తులకు సంబంధించి గొడవలు రావడంతో ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నారని అన్నారు. అధికారం చేజారిపోవడం తప్పదని తెలిసినందుననే అభ్యర్థులను ఒక చోటి నుంచి మరో చోటికి ట్రాన్స్ఫర్ లు చేసుకుంటున్నారని, ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదని ఎద్దేవా చేసారు. తాము అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని అంటూ అయిదేళ్లలో 20లక్షల మంది యువత కు ఇంటి నుంచే పని చేసుకునే ఉద్యోగాలు ఇప్పిస్తానన్నారు. ఇప్పటిలా ఆరోగ్యం దెబ్బతీసే జె బ్రాండ్ మద్యం కాకుండా మంచి మద్యం సరసమైన ధరలకు అందిస్తామని చెప్పారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాను దోచుకుంటున్న పాపాల పెద్దిరెడ్డిని, దోపిడీదారులైన ఇతర ఎమ్మెల్యేలను ఇంటికి పంపిస్తామని చెప్పారు. వాలంటీర్లను తొలగిస్తామనే ప్రచారాన్ని ఖండిస్తూ ప్రజలకు సేవలు అందించే వారికి ఏమీ కాదని, వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సేవ చేసే వారిపై మాత్రం చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు.

# హుస్సేన్ బీని పరామర్శించిన కాంగ్రెస్ నేత

## - ఆర్థిక సాయం అందించిన పరికపల్లి

ఖమ్మం, ఫిబ్రవరి 6:(నేటినిజం ప్రతినిధి): కొణిజర్ల మండలం పెద్దమునగాల గ్రామానికి చెందిన



షేక్ హుస్సేన్ బీ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆమెను పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించిన జిల్లా కాంగ్రెస్ నేత మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పదవికి రాజీనామా కానీ ప్రజా సేవకు కాదని గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన ఎవరు కూడా అధైర్యపడవద్దని అండగా ఉంటానని హామీనిచ్చారు. పదవి వున్న లేకున్నా ప్రజల్లోనే వుంటానని ప్రజలతోనే నా జీవితమని గ్రామ ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలా శ్రీనివాస్, దాసరి వీరబాబు, చింతల నాగేశ్వరావు, మరికంటి వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, చందు తదితరులున్నారు.

# ఈనెల 10 నుండి బండి సంజయ్ విజయ సంకల్ప యాత్ర



కరీంనగర్, ఫిబ్రవరి 6:బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈనెల 10 నుండి మరోసారి యాత్రకు సిద్ధమయ్యారు. ప్రజాహితమే లక్ష్యంగా. కేంద్ర అభివృద్ధి పథకాలను జనంలోకి తీసుకెళ్లడమే ధ్యేయంగా?. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంపై తిరిగి కాషాయ జెండా ఎగరేయడవే అంతిమంగా ఈ యాత్ర కొనసాగనుంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని మండలాలను, వీలైనన్ని ఎక్కువ గ్రామాల్లో పాదయాత్ర చేసేలా రూట్ మ్యాప్ ను సిద్ధం చేసుకున్నారు. అందులో భాగంగా కొండగట్టు అంజన్న సన్నిధిలో పూజలు నిర్వహించి మేడిపల్లి కేంద్రం నుండి బండి సంజయ్ తన యాత్రను ప్రారంభించనున్నారు

ఈ యాత్ర తొలివిడతలో వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల్లో చేపట్టనున్నారు. సిరిసిల్ల జిల్లాలోని తంగళ్లల్లిలో తొలివిడత ముగింపు సభను నిర్వహించనున్నారు. తొలిదశలో మొత్తం 119 కి.మీల మేరకు యాత్ర చేయనున్నారు. ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో యాత్ర చేయడంతోపాటు అధిక సంఖ్యలో గ్రామాల్లోకి వెళ్లి ప్రజలతో మమేకమవుతారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారు. నరేంద్రమోదీ ప్రభుత్వం గ్రామాల, పట్టణాల అభివృద్ధికి వెచ్చించిన నిధులను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తారు.

మరోవైపు యాత్ర సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాలు, మున్సిపాలిటీల మీదుగా యాత్ర చేసేలా రూట్ మ్యాప్ రూపొందిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే వరకు బండి సంజయ్ యాత్రను కొనసాగించేలా బీజేపీ నేతలు షెడ్యూల్ ను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు.

తొలిరోజు కొండగట్టు అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మేడిపల్లి మండల కేంద్రంలో బండి సంజయ్ పాదయాత్ర ప్రారంభమవుతుంది.

అనంతరం కొండాపూర్, రంగాపూర్, భీమారం, మన్నేగూడ, బొమ్మెన, దూలూరు, సిరికొండ, కథలాపూర్ వరకు యాత్ర చేస్తారు. యాత్రలో భాగంగా ఒక గ్రామం నుండి మరో గ్రామానికి వెళ్లే క్రమంలో వాహనంపై వెళతారు. గ్రామాల్లో మాత్రం పాదయాత్ర చేస్తూ ప్రజలతో మమేకమవుతారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సగటున 3 రోజుల చొప్పున యాత్ర చేసేలా రూట్ మ్యాప్ ఖరారు చేశారు. ఈరోజు కరీంనగర్ లోని పద్మశాలి సంఘం భవన్ లో యాత్ర ఏర్పాట్లపై బీజేపీ నాయకులతో సమావేశమయ్యారు.

కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణతోపాటు పార్లమెంట్ ప్రభారీ మీసాల చంద్రయ్య, కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావుసహా ఆయా జిల్లాల నుండి యాత్రకు సంబంధించి వివిధ విభాగాల బాధ్యులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ..ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతంతో తెలంగాణలో బీజేపీ రూపురేఖలే మారిపోయాయని, అదే తరహాలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేపట్టే యాత్రతో నియోజకవర్గంలో బీజేపీ తిరుగులేని శక్తిగా ఆవిర్భవించబోతుందన్నారు. ప్రజా సంగ్రామ యాత్ర చేసిన ప్రతి చోటు బీజేపీ బలపడిందని, ఓటింగ్ శాతం కూడా పెరిగిందని బండి సంజయ్ చెప్పారు. తాజాగా చేపట్టే యాత్రతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ రూపు రేఖలే మారిపోతాయని, రాబోయే ఎన్నికల్లో ఎంపీ సీటుతోపాటు స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యమన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ పవనాలు వీస్తున్నాయని, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ 17 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో 11 ఎంపీ స్థానాలు బీజేపీ గెలుచుకోవడం తథ్యమని జాతీయ మీడియా, సర్వే సంస్థల నివేదికలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు.

# నర్సింగ్ కాలేజీలకు శంకుస్థాపన చేసిన డాక్టర్ మన్సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:దంత ఆరోగ్య సంరక్షణలో భాగంగా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ జాతీయ దంత వైద్య కమిషన్ (ఎన్ డి సి) నూతన ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ లో మూడు , జమ్మూ కాశ్మీర్ లో ఒక నర్సింగ్ కళాశాలలకు, వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఇంకా, అండర్ గ్రాడ్యుయేట్ దంత కళాశాలల మూల్యాంకనం , రేటింగ్ కోసం డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా , క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మధ్య జరిగిన అవగాహన ఒప్పంద కార్యక్రమానికి డాక్టర్ మాండవీయ అధ్యక్షత వహించారు. నేషనల్ హెల్త్ డిజిటల్ మిషన్ కింద నేషనల్ డెంటల్ రిజిస్టర్ ను ప్రారంభించారు. త్రిపుర ముఖ్యమంత్రి డాక్టర్ మాణిక్ సాహా, జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ మనోజ్ సిన్హా వర్చువల్ గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డాక్టర్ మాండవీయ "డెంటల్ కమిషన్ ఏర్పాటు దంత విద్య , పరిపాలనలో కొత్త శకానికి నాంది పలుకుతుంది" అని పేర్కొన్నారు. డెంటల్ కమిషన్ చట్టం ద్వారా దంత విద్యను మరింత ఆచరణాత్మకంగా, చౌకగా, మొత్తం వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావడానికి, అదే సమయంలో రోగులకు తక్కువ ఖర్చుతో , మెరుగైన చికిత్సను అందించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేసిందని ఆయన అన్నారు. "మన దేశానికి ప్రయోజనం చేకూర్చే ఈ రంగంలోని అపారమైన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి వీలుగా నోటి పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం అత్యవసరం" అని డాక్టర్ మాండవీయ అన్నారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతను కొనియాడిన డాక్టర్ మాండవీయ, ఆరోగ్య సేవ ల కల్పన, లభ్యతను పెంపొందించే ప్రయోజనాల కారణాన్ని ప్రస్తావిస్తూ, ఆరోగ్యం పట్ల క్రియాశీలక దృక్పథాన్ని ప్రశంసించారు.

వన్ నేషన్ వన్ రిజిస్టర్ కింద రూపొందించిన నేషనల్ డెంటల్ రిజిస్టర్ (ఎన్ డి ఆర్) ఆవిష్కరణతో దేశ ప్రజలకు పారదర్శకంగా దంతవైద్యుడి గుర్తింపు, అర్హత లభిస్తుందని కేంద్ర ఆరోగ్య మంత్రి ఉద్ఘాటించారు. 'భారతదేశంలో ప్రాక్టీస్ చేస్తున్న దంతవైద్యులందరికీ సంబంధిత రాష్ట్ర దంత మండలి నుండి ధృవీకరణ తర్వాత ఎన్ డి ఆర్ యూనిక్ ఐడెంటిఫికేషన్ (డిసిఐ ఐడి) అందిస్తుంది. రాష్ట్ర దంత మండళ్లు ధృవీకరించిన దంతవైద్యులను గుర్తించడానికి ఎన్ డి ఆర్ పౌరులకు సహాయపడుతుంది' అని చెప్పారు.

నర్సింగ్ శ్రామిక శక్తిని బలోపేతం చేయడానికి ప్రాంతాల మధ్య ఆరోగ్య అసమానతలను తగ్గించడానికి ప్రభుత్వ నిబద్ధతను వివరిస్తూ, "ప్రస్తుతం ఉన్న వైద్య కళాశాలలతో కలిసి 157 కొత్త నర్సింగ్ కళాశాలలను స్థాపించే ప్రభుత్వ పథకంలో ఈ కార్యక్రమం ఒక భాగం" అని డాక్టర్ మాండవీయ పేర్కొన్నారు. ' ఆరోగ్య, వైద్య మౌలిక సదుపాయాల రంగంలో సాధించిన పురోగతి నాణ్యమైన , సరసమైన ఆరోగ్య సంరక్షణను అందిస్తుంది. ఆరోగ్య సంరక్షణ రంగంలో అనేక అవకాశాలను తెరుస్తుంది, ఇది దేశానికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది' అని ఆయన పేర్కొన్నారు. విదేశాల్లో శిక్షణ పొందిన భారతీయ నర్సులకు పెరుగుతున్న డిమాండ్ కారణంగా వైద్య విద్యా సంస్థలలో విదేశీ భాషా కోర్సులను ప్రభుత్వం ప్రవేశ పెడుతోందని , అస్సాంలోని రెండు నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషలో విదేశీ భాషా కోర్సు ఇందుకు ఉదాహరణ అని ఆయన తెలిపారు. విదేశాలలో అవకాశాలను అందిపుచ్చుకోవడంలో విద్యార్థులకు అదనపు ప్రయోజనాన్ని అందించే విధంగా విదేశీ భాషా కోర్సులను ప్రభుత్వం వైద్య విద్యా సంస్థల్లో చేర్చిందని వివరించారు.

శ్రీ మాణిక్ సాహా మాట్లాడుతూ, ఆరోగ్య రంగంలో చోటు చేసుకున్న మార్పును ప్రశంసించారు. "ఈ సంస్థల స్థాపన సామాన్యులకు ప్రయోజనం చేకూరుస్తుంది, అందుబాటు ధరలో ఆరోగ్య సంరక్షణ సేవలు సులభంగా అందుబాటులోకి వస్తాయి" అని అన్నారు.

ఈ సందర్భంగా జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ మనోజ్ సిన్హా ప్రసంగిస్తూ, ఆరోగ్య సేవలను అందించడంలో నర్సుల పాత్ర కీలకమని అన్నారు. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ కోసం జాతీయ ఆదేశానికి అనుగుణంగా ఆరోగ్య సంరక్షణలో అర్హత కలిగిన మానవ వనరులను పెంచే దిశగా నర్సింగ్ కళాశాలల స్థాపన ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అపూర్వ చంద్ర, ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ విపుల్ అగర్వాల్, సీనియర్ ప్రభుత్వ అధికారులు, పద్మశ్రీ (1992), పద్మభూషణ్ (2005) (హెచ్ ఒ ఎన్ వై ) బ్రిగేడియర్ డాక్టర్ అనిల్ కోహ్లీ, పద్మశ్రీ డాక్టర్ ఆర్ కె బాలి, డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా,

డెంటల్ కమిషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ డాక్టర్ దిబ్యేందు మజుందార్, ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ మోంటు ఎం పటేల్, ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ డాక్టర్ టి.దిలీప్ కుమార్, రాజ్ భవన్ జమ్మూలోని సర్దార్ పటేల్ పీజీ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ అండ్ మెడికల్ సైన్స్, బుద్ధా డెంటల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్, జమ్మూకశ్మీర్ నర్సింగ్ కాలేజ్, మచిలీపట్నం నర్సింగ్ కాలేజ్ ఆంధ్రప్రదేశ్, డెంటల్ కాలేజ్, రిమ్స్, రాంచీ, సవీత డెంటల్ కాలేజ్, చెన్నై, శిక్షా 'ఓ' అనుసంధన్ (ఐడీఎస్) లకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఆహార భద్రత, ప్రమాణాల నిబంధనలను క్రమబద్ధీకరించడానికి సవరణలను ఆమోదించిన ఫుడ్ అథారిటీ 43వ సమావేశం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6:'వన్ నేషన్, వన్ కమోడిటీ, వన్ రెగ్యులేటర్' అనే కాన్సెప్ట్ ద్వారా వ్యాపారాన్ని సులభతరం చేసే దిశగా, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ ఎస్ ఎస్ ఏఐ) యూనియన్ అధ్యక్షతన ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన 43వ సమావేశంలో ఆరోగ్య కార్యదర్శి, శ్రీ అపూర్వ చంద్ర, ఆహార భద్రత మరియు ప్రమాణాల నిబంధనలను క్రమబద్ధీకరించడానికి వివిధ సవరణలను ఆమోదించారు.

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) లేదా ఆహార ఉత్పత్తులకు ఆగ్మార్క్ ధృవీకరణను తొలగించడానికి వివిధ ఆహార భద్రత మరియు ప్రమాణాల నిబంధనలలో వివిధ సవరణలు సమావేశంలో ఆమోదించారు. సవరణలు పూర్తయిన తర్వాత, ఆహార ఉత్పత్తులకు ఎఫ్ఎస్ఎస్ఏఐ ధృవీకరణ మాత్రమే తప్పనిసరి చేయడంతో తప్పనిసరి ధృవీకరణ కోసం ఆహార వ్యాపారాలు వేర్వేరు అధికారుల వద్దకు వెళ్లవలసిన అవసరం లేదు.

ఇతర ఆమోదాలలో మీడ్ (హనీ వైన్), ఆల్కహాలిక్ రెడీ-టు-డ్రింక్ (ఆర్టిడి) పానీయాల ప్రమాణాలు, పాల కొవ్వు ఉత్పత్తుల ప్రమాణాల సవరణ, హలీమ్ ప్రమాణాలు మొదలైనవి ఉన్నాయి.

ఫుడ్ అథారిటీ ఆహార ఉత్పత్తుల నియంత్రణ సమ్మతిని నిర్ధారించడానికి విశ్లేషణ పద్ధతులలో మొదటి సరిగా ఇటువంటి ప్రక్రియ మరియు సమగ్ర మాన్యువల్లను కూడా ఆమోదించింది. వివిధ ఆహార భద్రత, ప్రమాణాల నిబంధనలకు సంబంధించిన సవరణలు ఖరారు చేయడానికి ముందు వాటాదారుల వ్యాఖ్యలను ఆహ్వానించడానికి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కోసం సమావేశంలో ఆమోదించారు. ఈ నిబంధనలు పాల కొవ్వు ఉత్పత్తుల ప్రమాణాల సవరణను కలిగి ఉన్నాయి, ఇందులో భాగంగా నెయ్యి కోసం కొవ్వు ఆమ్లాల అవసరాలు ఇతర పాల కొవ్వు ఉత్పత్తులకు కూడా వర్తిస్తాయి.

ఫుడ్ అథారిటీ మాంసం ఉత్పత్తుల ప్రమాణాల్లో భాగంగా 'హలీమ్'కు కూడా ప్రమాణాలు నిర్ణయించబోతోంది. హలీమ్ అనేది మాంసం, పప్పులు, ధాన్యాలు, ఇతర పదార్థాలతో తయారు చేయబడిన వంటకం, దీనికి ప్రస్తుతం ఎటువంటి ప్రమాణాలు లేవు. ఎఫ్ఎస్ఎస్ఏఐ సిఈఓ శ్రీ జి. కమల వర్ధనరావు, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, వాణిజ్య మంత్రిత్వ శాఖ, వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆహారం మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ, చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ అధికారులు; రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఈ సమావేశానికి హాజరయ్యారు. పారిశ్రామిక సంఘాలు, వినియోగదారుల సంస్థలు, పరిశోధనా సంస్థలు, రైతు సంఘాల ప్రతినిధులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

# 136 మందికి కల్యాణ లక్ష్మి చెక్కుల అందజేత

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 6:పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం వరం లాంటిదని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. పేదరికం వల్ల ఆడపిల్లల పెళ్లి చేయడానికి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అదనంగా ఇవ్వనున్నట్లు మంగళవారం వెల్లడించారు. మక్తల్ పట్టణంలోని ప్రజా భవన్ లో 136 మందికి కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 15 మందికి షాది ముబారక్ ద్వారా మొత్తం 151 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

కాంట్రాక్టర్ సంతోష్ పాటిల్ ఆత్మహత్య కేసులో...

# సీఎం సిద్ధరామయ్య సహా నలుగురికి కర్నాటక హైకోర్టు జరిమానా

బెంగళూరు ఫిబ్రవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్)కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కేబినెట్ మంత్రులు ఎంబీ పాటిల్, రామలింగారెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రణదీప్ సూర్జేవాలాకు ఆ రాష్ట్ర హైకోర్టు రూ.10వేల జరిమానా విధించింది. నలుగురిని ప్రజాప్రతినిధుల కోర్టులో హాజరుపరచాలని ఆదేశించింది. మార్చి 6న సీఎం సిద్ధ రామయ్య, 7న రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి, 11న కాంగ్రెస్ కర్నాటక ఇన్‌చార్జి రణదీప్ సూర్జేవాలా, 16న పరిశ్రమలశాఖ మంత్రి ఎంబీ పాటిల్ కోర్టులో హాజరుకావాలని చెప్పింది. కాంట్రాక్టర్ సంతోష్ పాటిల్ ఆత్మహత్య కేసులో అప్పటి మంత్రి కేఎస్ ఈశ్వరప్పను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ 2022 ఏప్రిల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రస్తుత సీఎం సహా కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. కాంట్రాక్టర్ సంతోష్ పాటిల్ బెలగావి వాసి కాగా.. ఆయన ఉడిపిలోని హోటల్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డారు. అయితే, తాను చేసిన పనులకు ఈశ్వరప్ప కమిషన్ డిమాండ్ చేశారని ఆరోపించారు. అయితే, ఈశ్వరప్ప ఆరోపణలను తోసిపుచ్చడంతో పాటు ఆయనపై పరువు నష్టం కేసు నమోదు చేశారు. కాంట్రాక్టర్ ఆత్మహత్య కేసులో మంత్రి రాజీనామా చేయాలని అప్పటి కాంగ్రెస్ నేతలు నిరసన చేపట్టారు. అప్పటి సీఎం బసవరాజ్ బొమ్మై నివాసం వైపు వెళ్లేందుకు ప్రయత్నించా డీకే శివకుమార్‌తో సహా కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

# మొబైల్‌లో పోర్న్ క్లిప్ చూసి.. చెల్లెల్ని రేప్ చేసి హత్య

**-యూపీ లోని కస్‌గంజ్‌లో ఈ దారుణ ఘటన**

లక్నో ఫిబ్రవరి 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): యూపీ లో ఓ షాకింగ్ ఘటన జరిగింది. 19 ఏళ్ల కుర్రాడు తన మైనర్ సోదర్ని రేప్ చేసి హత్య చేశాడు. కస్‌గంజ్‌లో ఈ దారుణ ఘటన చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. సంజూ అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్‌లో పోర్న్ వీడియోలు చూసిన తర్వాత తన సోదరిపై అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 3వ తేదీ రాత్రి ఈ ఘటన జరిగింది. ఇంట్లో చెబుతుందన్న భయంతో సోదర్ని అతను హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు.కేసును దర్యాప్తు చేస్తున్న సమయంలో ఈ విషయాలు వెల్లడైనట్లు పోలీసులు చెప్పారు. పటియాలీ కొత్వాలి ఇంచార్జ్ ఎస్ఐ గోవింద్ బల్లభ్ శర్మ దర్యాప్తు అంశాలను ప్రకటించారు. తన మేనల్లుడి గురించి అతని మామ ఫిర్యాదు ఇచ్చినట్లు పోలీసులు చెప్పారు.ఫిబ్రవరి 4వ తేదీన ఫిర్యాదు ఇచ్చారు. నిందితుడి కోసం పోలీసులు గాలించారు. సోమవారం సాయంత్రం అతన్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు సంజూ తండ్రి ఏడాది క్రితమే మరణించాడు. తల్లి, సోదరితో కలిసి అతను జీవిస్తున్నాడు. అయితే అఘాయిత్యం జరిగిన రోజున తల్లి బంధువల ఇంటికి వెళ్లింది. ఇంట్లో ఒంటరిగా ఉన్న ఆ కుర్రాడు తన సోదరిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. మొబైల్‌లో పోర్న్ చూసిన అతను చెల్లెల్ని రేప్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

# కారుతో ఢీకొట్టి.. కానిస్టేబుల్‌ను చంపిన ఎర్రచందనం స్మగ్లర్లు..

అమరావతి, ఫిబ్రవరి 6:ఎర్రచందనం స్మగ్లర్లు బరి తెగించారు. కారుతో ఢీకొట్టి కానిస్టేబుల్ ను చంపిన ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లాలో చోటుచేసుకుంది. ఎర్రచందనం దొంగిలిస్తూ అడ్డుకోబోయిన టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్‌ను అత్యంత దారుణంగా కారుతో ఢీకొట్టి హత్య చేశారు. అనంతరం పారిపోయేందుకు యత్నించారు.

అయితే పట్టువదలకుండా స్మగ్లర్ల వెంట పోలీసులు వెంటపడ్డారు. దీంతో కారును వదిలి ముగ్గురు పారిపోయారు. మరొక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మొత్తం ఏడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ తెల్లవారుజామున కేవీపల్లి మండలం హుందేవారిపల్లి వద్ద టాస్క్‌ఫోర్స్ పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారు.

అయితే ఓ కారులో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో కారును ఆపి చెకింగ్ చేసేందుకు కానిస్టేబుల్ గణేశ్‌తో పాటు మిగిలిన పోలీసులు ప్రయత్నం చేశారు. అయితే కారును ఆపలేదు.

దీంతో వారిని పట్టుకునేందుకు కారును వెంబడించారు. ఈ క్రమంలో స్మగ్లర్లు కారును ఆపకుండా కానిస్టేబుల్ గణేశ్‌ను ఢీకొట్టి పారిపోయేందుకు యత్నించారు.

ఈ ఘటనలో కానిస్టేబుల్ గణేశ్ అక్కడికక్కడే మృతిచెందారు. కానిస్టేబుల్ మృతితో పోలీసులు విషాదంలో మునిగిపోయారు.

# గ్రంథాలయ భవననిర్మాణానికి చర్యలు తీసుకోవాలి:మంత్రి తుమ్మల



ఖమ్మం, ఫిబ్రవరి 6:(నేటినిజం ప్రతినిధి): గ్రంథాలయ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మంత్రి గ్రంథాలయ స్థలాన్ని పరిశీలించారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరితగతిన నూతన భవన నిర్మాణానికి మంచి ప్లాన్ తో చర్యలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కార్పొరేటర్ కమర్తపు మురళి, గ్రంథాలయ కార్యదర్శి మంజువాణి, అధికారులు తదితరులున్నారు.

# త్రాగునీటి సమస్య లేకుండా చూసుకోండి -ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 6:అచ్చంపేట నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మంగళవారం అంబేద్కర్ ప్రజా భవన్ క్యాంప్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు , మండల అధికారులు అచంపేట్ డివిజన్ అధికారులు గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను ప్రత్యేక శ్రద్ధ పెట్టి సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా చూడాలి అని పిలుపునిచ్చారు..

వచ్చేది వేసవికాలం కావడంతో దృష్టిలో ఉంచుకొని త్రాగునీరు మరియు డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారులపైనే ఉందని గుర్తు చేశారు.

ప్రత్యేక అధికారాలు గ్రామాలకు గ్రామపంచాయతీలో వెళ్లకుండా నిర్లక్ష్యంగా వహిస్తే వారిపైన శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కారం చూడాల్సిన బాధ్యత మండల అధికారులు డివిజన్ అధికారులు వివిధ మండలానికి చెందినటువంటి ముఖ్య అధికారుల అందరి పైన ఉంది కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ఈ ప్రజా పాలనలో భాగస్వాములై ప్రజలకు చేరువై పాలన అందించాలని పేర్కొన్నారు.

## బీహార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే

బీహార్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు శ్రీశైలం దేవస్థానం సందర్శనకు వెళుతున్న సందర్భంలో నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని .అమ్రాబాద్ మండలం మన్ననూర్ వనమాలిక గెస్ట్ హౌస్ లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి స్వాగతం పలికారు.

# ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ చీరల పంపిణీ

మహబూబాబాద్, ఫిబ్రవరి 6:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని గంట్లకుంట, రాజమాన్సింగ్ తండా మరియు వివిధ గ్రామాలలో ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ట్రస్ట్ నుండి వివిధ గ్రామాలలో చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంట్లకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్తినేని సోమన్న, ఎండి ముక్తార్ పాషా, మండల ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్ పెద్దగాని సోమయ్య,మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్,చెరుకు సత్యం,పెద్దవంగర యూత్ అధ్యక్షులు బీసు హరికృష్ణ గౌడ్,తొర్రూర్ యూత్ అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ యాదవ్,సంపత్,మహేష్ యాదవ్ , పెద్దవంగర యువజన సోషల్



మీడియా ఇంచార్జ్ బానోత్ రామ్ చరణ్, మచ్చ వెంకన్న ,శీలం హరిత, బెడద మంజుల, అండాలు, కన్నె సతీష్, కన్నె సంతోష్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




